Volume VI - Issue IV
April 2023

UESI

# విద్యార్థి తెలంగాణ వెలుగు



## ధన నిర్వహణ మన బాధ్యతే!

# నిబద్ధత

ఆయన భారతదేశంలో అత్యంత విజయవంతమైన పెట్టుబడిదారులలో ఒకరు. 'బుల్ ఆఫ్ దలాల్ స్ట్రీట్' మరియు 'ఇండియన్ వారెన్ బఫెట్' గా పేరొందిన ఆయన నైపుణ్యం, వ్యూహాత్మక పెట్టుబడులకు ప్రసిద్ధి. స్టాక్ మార్కెట్లో, ఇతర ఫైనాన్షియల్ సెక్టార్స్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా చాలా ధనాన్ని సంపాదించాడు మరియు విజయానికి ప్రసిద్ధి చెందాడు. స్టాక్ మార్కెట్లో తన విజయంతో పాటు తన నిధిని దాతృత్వ ప్రయోజనాల కోసం ఉపయోగించాడు. అనాథాశ్రమాలు, ఎడ్యుకేషనల్ ఫండ్స్‌ను, స్వచ్ఛంద సంస్థలను స్థాపించి లెక్కలేనన్ని మందికి సహాయం చేశాడు. పేదరికం, పర్యావరణ క్షీణత వంటి సామాజిక సమస్యలను పరిష్కరించే ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. సంపదను తెలివిగా ఎలా ఉపయోగించుకోవచ్చో అనేదానికి ఆయన ఒక ఉదాహరణ. ఆయనే రాకేష్ ఝున్ఝున్వాలా.

ఇలా లోకంలో ఎంతోమంది దీర్ఘకాలిక పద్ధతులను అవలంభిస్తూ తమ ధనాన్ని, సంపదను వృద్ధి చేసుకుంటూ, కాపాడుకుంటూనే పలు కార్యక్రమాలకు తమ ధనాన్ని, సంపదను ఉపయోగిస్తున్నారు. మరి సకల ఐశ్వర్యాలకు కారణభూతుడైన దేవుడు మనకు ప్రసాదించిన ధనాన్ని, సంపదను ఏవిధంగా నిర్వహిస్తున్నాం? దేవుడు మనకు ఇచ్చినవాటిని సద్వినియోగం చేయడానికి ఏమేరకు ప్రతిభను కనపరుస్తున్నాం?

విశ్వాసులంగా ఈ సమాజంలో భాగమైన మనం కూడా మన ఆర్థిక వనరులను బాధ్యాతాయుతంగా ఉపయోగించాలి. సరైన క్రమశిక్షణ, శ్రద్ధ కలిగి, వివిధ పద్ధతులను తెలుసుకొని, వ్యక్తిగత ప్రణాళికల ను రూపొందించుకుంటే విశ్వాసులు కూడా తమ నిధిని తెలివిగా వృద్ధిచేసుకోవచ్చు. బడ్జెట్ వేసుకుంటే అనవసరమైన ఖర్చులను తొలిగించుకొని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు ధరలను తెలుసుకోవడం, సాధ్యమైనప్పుడు ముందుగానే ఆర్థిక పద్ధతులను తెలుసుకోవడం ద్వారా అనైతిక పద్ధతులకు గురికాకుండా నిరోధించవచ్చు.

విశ్వాసులంగా మనం గుర్తుపెటుకోవలసిన విషయం ఏమిటంటే, తాత్కాలికమైన, భౌతికమైన సంపదలను స్వార్థ లేదా భౌతిక ఆనందాల కోసం కూడబెట్టుకోవడంపై మనం దృష్టి పెట్టకూడదు. అలా చేస్తే మనం సంపాదించే విధానం, ఉపయోగించే విధానం దేవునికి అవమానాన్ని తీసుకురాగలదు. బదులుగా, మన సమయాన్ని, ప్రతిభను, ధనాన్ని, సంపదను దేవుని సేవించడానికి, గౌరవించడానికి, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే విధంగా ఉండాలి.

దేవుడు మనకు ధనాన్ని, సంపదను అనుగ్రహించడమే కాకుండా దానిని కాపాడవలసిన బాధ్యతను కూడా ఇచ్చాడు. వాటిని నిర్వహించడానికి తగిన జ్ఞానాన్ని కూడా ఇస్తాడనడానికి యోసేపు గొప్ప ఉదాహరణ. యోసేపు కాలంలో ఐగుప్తులో కరువు రాకముందు విస్తారమైన సంపదను, ధాన్యాన్ని దేవుడు ఇచ్చాడు. దానిని కాపాడేందుకు దేవుడు యోసేపుకు తగిన జ్ఞానమిచ్చాడు. అందుకు తగి నట్లుగానే యోసేపు కూడా ఏర్పాట్లు చేసాడు. కాబట్టి, "ప్రతి చిన్న చిన్న ఖర్చుల పట్ల కూడా జాగ్రత్త వహించకపోతే, ఒక చిన్న లీకేజీ ఒక పెద్ద నౌకను ఎలా ముంచేస్తుందో అలాగే కాలక్రమేణా చిన్న ఖర్చులు కూడా మన ఆర్థిక వనరులలో పెద్ద అంతరాన్ని సృష్టించగలవు" అని బెంజమిన్ ఫ్రాంక్లిన్ అంటాడు.

మనం మన ధనానికి, సంపదకు నమ్మకమైన నిర్వాహకులుగా ఉండాలంటే, మన అవసరాలను అర్థం చేసుకొని మనకు అత్యంత ముఖ్యమైన వాటి ఆధారంగా మన వనరులకు మాత్రమే ఉపయోగించాల్సిన అవసరం ఉంది. ఇలా చేయడం ద్వారా నిబద్ధత కలిగిన మంచి గృహ నిర్వాహకులంగా ఉంటాం. భళా! నమ్మకమైన దాసుడా అని దేవుని చేత అనిపించుకుంటాం. దేవుడు అట్టి కృపను దయ చేయును గాక.

**– కె. జాన్ భూషణం**, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume VI - Issue IV, Apr 2023
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి | 4 |
| డోంట్ ... బీ హ్యాపీ | 7 |
| Adding value to God's treasure | 9 |
| ఆకాంక్షల జాబితా ... | 11 |
| డేవిడ్ లివింగ్ స్టన్ | 15 |
| Death and Resurrection of Jesus | 18 |
| ఖజానా కహానీ | 19 |
| మెంటార్స్‌ని మరచిన మెంటీస్ | 21 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388
Note:This account is only for VV & Literature purchases

## THEMES

**MAY: LIFE HACKS, JUNE: BE TRUE**

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## UESI-TS

VIDYARTHI VELUGU
EDITORIAL BOARD

WISHES

*Good Friday &*
*Happy Easter*



## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



దృక్పథం

# పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి

అది 2012, జూన్ మాసం, 2వ తేదీ, మేము అపార్టుమెంట్లో 2వ అంతస్థులో ఉండేవారం. వేము సాత్విక్‌ని తీసుకొని కంటి ఆసుపత్రికి 11 గంటల సమయానికి వెళ్లి వైద్యుని సంప్రదించి తిరిగి 12:30లకు తిరిగి ఇంటికి వచ్చే సరికి తలుపు తెరిచుంది, తలుపు గొళ్ళెము ఇరగగొట్టబడి ఉంది. బీరువా తలుపు తెరవబడి ఉంది. బీరువాలో ఉన్న బంగారము దొంగిలించబడింది. పోలీస్ స్టేషన్ చుట్టూ ఎంత తిరిగిన పోగొట్టుకొన్న విలువైన ఆభరణాలు తిరిగి రాలేదు. ఈ లోకములో మన ధనానికి ఏమాత్రము భద్రత లేదు. భూమి మీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు, ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు (మత్తయి 6:19). దేవుని వాక్యం మన అనుదిన అవసరాల నిమిత్తం మనం కష్టపడి పని చేసుకోవాలి, చక్కని ప్రణాళిక కలిగియుండాలి, అలానే ధనము పట్ల చక్కని దృక్పథం కలిగియుండాలని బోధిస్తుంది. దేవుని వాక్యములో ధనము గురించి మత్తయి 109 సార్లు, మార్కు 57 సార్లు, లూకా 94 సార్లు, యోహాను 88 సార్లు ప్రస్తావించారు. యేసు ప్రభువు ధనము గురించి వేరే ఇతర అంశం కంటే 5 రెట్లు ఎక్కువగా ప్రస్తావించారు. ధనము విషయములో సరైన దృక్పథం లేకపోవడంతో కొంత మంది విశ్వాసము నుండి తొలిగిపోయారు.

**ధనము విషయములో కొన్ని హెచ్చరికలు**

- ✦భూమిమీద మీకొరకు ధనమును కూర్చు కొనవద్దు, కూడబెట్టవద్దు
- ✦ధనాపేక్ష వద్దు. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము, కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి (1 తిమో 6:10).
- ✦ఐశ్వర్యము పొంద ప్రయాసపడకుము నీకు అట్టి అభిప్రాయము కలిగినను దాని విడిచిపెట్టుము (సామె 23:4).
- ✦ధనాన్ని సేవించవద్దు, ధనానికి దేవుని స్థానం ఇవ్వవద్దు, మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు.
- ✦ధనాన్ని నమ్ముకోవద్దు, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచవద్దు (1 తిమో 6:17).
- ✦లంచం తీసుకోకు, అన్యాయము చేయకు
- ✦నీది కానిది నీ దగ్గర ఉండకూడదు, ఆశించడమే పాపము

ఆ దినాలలో శాస్త్రులు పరిసయ్యులు "ఎక్కువ ధనము ఉంది అంటే అర్థం దేవుడు ఎక్కువగా ఆశీర్వదిస్తున్నాడు" అనే దృక్పథం కలిగియుండే వారు. అందువలన ధనార్జనే వారి పని. మనలో చాల మంది ఇలాంటి దృక్పథం కలిగియున్నాము. ఆ దినాలలో ధనము అనగా దుస్తులు, ధాన్యం, పశువులు, బంగారము. మన అవసరాల నిమిత్తం ధనం అవసరం, కానీ విలాసాల కొరకు ధనము కూర్చుకోవద్దు అని బైబిల్ హెచ్చరిస్తుంది. ఈ సమాజములో ధనవంతులకు మాత్రమే విలువ ఉంది అనిపిస్తుంది కానీ బైబిల్ దీనికి భిన్నముగా బోధిస్తుంది. మనం ధనాన్ని కలిగియుండవచ్చు కానీ ధనం మనలను కలిగియుండకూడదు. మనం ఏ పని చేసిన ధనం దృష్టితో చేయకూడదు. దేవుని రాజ్యము దృష్టితో చేయాలి.

**పరలోకములో మనకొరకు ధనము ఎందుకు కూర్చుకోవాలి? ఎలా కూర్చుకోవాలి?**

- పరలోకములో ఉన్న ధనానికి భద్రత ఉంది
- మన హృదయము పరలోకము వైపు ఉంటుంది
- మనము క్రీస్తుతో కూడా లేపబడిన వారము కాబట్టి (కొలొస్స 3:1)
- దేవుని రాజ్యమును మొదట వెదికే వారము కాబట్టి (మత్తయి 6:33)
- మనము ధనమును సేవించం కాబట్టి (మత్తయి 6:24)
- మనము మేలు చేయుటకు పిలువబడ్డాము కాబట్టి (గలతి 6 :10)
- ఈ జీవిత కాలముమట్టుకే నిరీక్షించు వారము కాదు కాబట్టి
- ధనము దేవునికి మనకు మధ్య వచ్చే అవకాశము ఉంది కాబట్టి
- అక్కరలో ఉన్న వారికి పంచుకోవడము ద్వారా పరలోక ధనాన్ని పెంచుకోవచ్చు

మనము సాధారణమైన జీవనశైలి కలిగియుండడం ద్వారా అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడానికి అవకాశముంది. సాధారణమైన జీవనశైలికి మన ప్రభువే మాదిరి. విలాస జీవితానికి అలవాటుపడి అప్పుల పాలైన గ్రాడ్యుయేట్స్‌ని చూస్తున్నాము. ఎప్పుడు కూడా నీకున్న దానికి కంటే తక్కువగా కనపడు, తక్కువలో సర్దుకోవడం నేర్చుకోవాలి. మనలో చాలమంది మన అవసరాన్ని కంటే ఎక్కువే సంపాదిస్తున్నాము. మంచిదే కానీ విలాసాలకు కూడదు. చక్కని ప్రణాళిక కలిగి మన ధనాన్ని నిత్యత్వ రాబడులు నిమిత్తం వెచ్చించు. ఈ లోక ధనంతో పరలోకంలో ఎక్కువ మంది స్నేహితులను సంపాదించుకోవచ్చు. ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును. యేసు ధనవంతుని చూచి అతని ప్రేమించి "నీకు ఒకటి కొదువగానున్నది, నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు నీకు ధనము కలుగును, నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను" (మార్కు 10:21). మీకు కలిగిన వాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించు కొనుడి (లూకా 12:33). బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చు వాడు వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును. పేదవారిని అక్కరలో ఆదుకోవడం ముఖ్యముగా పేద విశ్వాసులకు సహాయపడాలి. గొప్ప దైవజనుడైన జాన్ వెస్లీ బహు సంపన్నమైన వ్యక్తి. అయన వ్రాసిని పాటలు మరియు పుస్తకాల అమ్మకముతో సంపదను ఆర్జించాడు. కానీ దేవునినే తన జీవితములో ప్రథమ స్థానంగా ఉంచుకొన్నాడు. ఒక సమయములో అయన 50 వేల పౌండ్ల ధనాన్ని ప్రజలకు ఇచ్చివేశాడు. మోనోబాజ్ రాజు అయినప్పుడు అతను తన పూర్వీకులు, మునుపటి రాజుల నుండి చాలా సంపదను వారసత్వంగా పొందాడు. కానీ తన పాలనలో అతను తన సంపదను పేదలకు, అవసరంలో ఉన్నవారికి, బాధలో ఉన్నవారికి, అనారోగ్యముతో ఉన్నవారికి ఇచ్చాడు. అతని సోదరులు అతని వద్దకు వచ్చి, "నీ తండ్రులు, పూర్వికులు చాలా ధనాన్ని సేకరించి, నీకు ఇచ్చారు, కానీ మీరు ఆ నిధిని పంచేసారు" అని చెప్పారు. అతను వారితో ఇలా అన్నాడు: "నా తండ్రులు ఈ లోకం కోసం నిధులు సేకరించారు, నేను పైన లోకం కోసం నిధులు

సేకరించాను, వారు మనుషులు పాలించే స్థలంలో సంపదను నిల్వ చేసారు, పరలోకంలో నేను సంపదను నిల్వ చేసాను. నా తండ్రులు వడ్డీ లేని నిధులను సేకరించారు, నేను శాశ్వతంగా వడ్డీని పొందే నిధులను సేకరించాను, నా తండ్రులు డబ్బును సేకరించారు, నేను ఆత్మల సంపదను సేకరించాను, నా తండ్రులు ఈ ప్రపంచంలో నిధులు సేకరించారు మరియు నేను రాబోయే ప్రపంచంలో నిధులను సేకరించాను". కాబట్టి రాజైన మోనోబాజ్ మన ప్రభువు మాట్లాడిన భావనను అర్థం చేసుకున్నట్లుగా మనం కూడా జ్ఞానయుక్తంగా ప్రభువు రాజ్యంలో పెట్టుబడి పెడదాం.

**– సురేష్ ఆర్యా,**
**ఏయూ జోన్ గ్రాడ్యుయేట్,**
**హైదరాబాద్**

\+ + + + + + + + +

# ... ప్రభు యేసుదే

**నీ** ధనము నీ ఘనము ప్రభు యేసుదే
నీ దశమా భాగమునీయ వెనుదీతువా - వెనుదీతువా ॥నీ ధనము॥

ధరలోన ధన ధాన్యముల నీయగా
కరుణించి కాపాడి రక్షింపగా (2)
పరలోక నాధుండు నీకీయగా
మరి యేసు కొరకీయ వెనుదీతువా ॥నీ ధనము॥

పాడిపంటలు ప్రభువు నీకీయగా
కూడు గుడ్డలు నీకు దయచేయగా (2)
వేడంగ ప్రభు యేసు నామంబును
గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా ॥నీ ధనము॥

వెలుగు నీడలు గాలి వర్షంబులు
కలిగించె ప్రభు నీకు ఉచితంబుగా (2)
వెలిగించ ధర పైని ప్రభు నామము
కలిమి కొలది ప్రభున కర్పింపవా ॥నీ ధనము॥

కలిగించె సకలంబు సమృద్ధిగా
తొలగించె పలుబాధ భరితంబులు (2)
బలియాయె నీ పాపముల కేసువే
చెలువంగ ప్రభుకీయ చింతింతువా ॥నీ ధనము॥



# డోంట్ వర్రీ... బీ హ్యాపీ

"డోంట్ వర్రీ... బీ హ్యాపీ" అనేది చాలా సార్లు వింటుంటాము. నిజంగా బాధతో చింతిస్తూ ఉన్నవారి దగ్గరకు వెళ్లి ఇలా చెప్పలేము, కానీ ఈ వాక్యంలో చాలా నిజమున్నది. చింతించడం అనేది సహజమే కానీ అది మన అన్ని పరిస్థితులను, జీవితం మొత్తాన్ని ఏలనివ్వడం అనేది తప్పు. శ్రమలు, కష్టాలు, నిందలు అనేవి క్రైస్తవునికి సర్వ సాధారణం. ఇలాంటి సందర్భాల్లో సాతాను మనల్ని ఆందోళన, సందేహం మరియు భయంతో ఉంచడం కంటే వాడు మరేమి ఇష్టపడడు, ఎందుకంటే ఇలా మనం చింతించడం ద్వారా దేవుడు మన ద్వారా ఏమి చేయాలనుకున్నాడో దాని కోసం మనం మన పూర్తి సామర్థ్యాన్ని ఇవ్వలేమని సాతానుకు తెలుసు. మనలో ఉన్న చింత మనల్ని వైద్యులు చెబుతున్నట్టుగా నిద్రలేమి, అజీర్తి, అల్సర్స్, గుండెదడ వంటి భౌతికమైన అనారోగ్యాలకు గురి చేస్తుంది. మత్తయి 13-22లో యేసు క్రీస్తు చెప్పినట్టు, చింత లేక ఐహిక విచారం మనలో చిగురించిన వాక్యాన్ని ఎదగకుండా చేస్తుంది. ఈ సమయంలో సాతాను మనల్ని గందరగోళంలో నెట్టివేయడం వల్ల పరిశుద్ధాత్ముని స్వరాన్ని వినకుండా చేస్తాడు. ఇలా చూస్తే చింతించడం వల్ల మన భౌతిక ఆరోగ్యాన్ని కోల్పోతూ ఆధ్యాత్మికంగా కూడా దిగజారుతారుతామని తెలుస్తున్నది. దీనికి ముఖ్యమైన కారణమేంటంటే మనం సార్వభౌముడైన దేవుని నీడలో అయన చేతిలో భద్రపరచబడ్డామనేది మరచిపోవడమే. మనం చింతించి మన ఎత్తు మూరెడు పెంచుకోలేము అనే వాక్యం యొక్క ముఖ్య ఉద్దేశం దేవుని మీద ఆధారపడమని చెప్పడమే, దేవుడు ప్రయాసపడి భారం మోసికొనేవాళ్ళందరిని తన మీద ఆధారపడితే విశ్రాంతి ఇస్తానంటున్నాడు. అందుకే మనం మన వాస్తవ ప్రపంచంలోనికి వచ్చి మన బాధల వెనకున్న పరిస్థితి యొక్క నిజాన్ని అంగీకరించి దానిని దేవునికి అప్పచెప్పడం ఎంతో అవసరం. తద్వారా దేవుని వాక్యం అయన వాగ్దానాలు మనలో ఫలిస్తాయి. దేవుని వాక్యం, అయన సన్నిధి, తోటి విశ్వాసుల సహవాసం మనం బలపడేట్లుగా చేస్తాయి, మరియు మనం ఆరోగ్యకరంగా ఆలోచించడం మొదలు పెడతాం. క్రీస్తు తనను అప్పగించే

> సంతృప్తిగా ఉండటం అంటే రాజీపడి జీవించడం కాదు. ఈ రెండింటిలో వ్యత్యాసం ఉన్నది, రాజీపడే జీవితంలో ఇష్టం, సంతోషం ఉండవు కానీ సంతృప్త జీవితంలో అవి రెండు ఉంటాయి.

రాత్రి తీవ్రమైన దు:ఖానికి, చింతకు గురి కాబడినప్పటికీ (మత్తయి 26:37-46) శిష్యులతో వెళ్లి, తాను ప్రార్ధించి మనోధైర్యం పొంది శ్రమను ఎదుర్కోవడానికి తయారయ్యాడు. తద్వారా సిలువ మరణం ద్వారా మనకు విజయాన్ని, నిత్యత్వాన్ని సాధించాడు.

ఈ రోజుల్లో చాలా మంది కోవిడ్‌కు ముందు కోవిడ్‌కు తర్వాత అని తమ జీవితాలను పోల్చుకుంటున్నారు, వాటికి బలమైన కారణాలు ఉన్నప్పటికీ క్రైస్తవుని జీవితం మాత్రం క్రీస్తుని స్వీకరించక మునుపు మరియు స్వీకరించిన తరువాతదిగా మాత్రమే ఉండాలి. ఎందుకంటే, ఒక క్రైస్తవుని జీవితంలో ప్రతి సంఘటన దేవుని సార్వభౌమాధికారం క్రిందే అనుమతించబడుతాయి. చింతించడం కేవలం ఒక బలహీనత కాదు అది సర్వోన్నతుడైన దేవునిని అవమానించడం. దేవుని యందు విశ్వాసముంచిన మనం బైబిల్‌లోని వాగ్ధానాలను నమ్మి వాటిని సొంతం చేసుకోవాలి. అలాగే మనకు దేవుడు అనుగ్రహించిన జీవితం మరియు వాటి పరి స్థితులలో మనం దేవునికి నమ్మకంగా జీవించాలి. పౌలు, ఫిలిప్పి 4:12లో తాను ఎలాంటి పరి స్థితిలో ఉన్న కూడా ఆ పరిస్థితిలో సంతృప్తిగా ఉండటం నేర్చుకున్నట్లుగా చెబుతూ యావత్ క్రైస్తవ్యానికి అతి గొప్ప మాదిరిని చూపాడు. ఈ రోజుల్లో చాల మంది క్రైస్తవులు ఇతరుల ను పోల్చుకొంటూ అనునిత్యం ఎదో ఒకటి కొంటునే ఉంటున్నారు. అవసరమున్న లేకున్నా, ఆర్థికంగా కష్టమైనా క్రొత్తవి మార్కెట్‌లోకి రాగానే కొంటున్నారు. సామర్థ్యానికి మించి ప్రాపర్టీస్ కొంటున్నాము. తద్వారా మనల్ని కష్టాల్లోనికి నెట్టి వేసుకొని చింతిస్తూ జీవిస్తున్నాము. అందుకే జీవితములో సంతృప్తి యొక్క విలువ ఎంత అవసరమో మనము పౌలు వలె గుర్తించాలి. సంతృప్తిగా ఉండటం అంటే రాజీపడి (compromise) జీవించడం కాదు. ఈ రెండింటి లో వ్యత్యాసం ఉన్నది, రాజీపడే జీవితంలో ఇష్టం, సంతోషం ఉండవు కానీ సంతృప్త జీవితంలో అవి రెండు ఉంటాయి. ఉన్నదానిలో సంతృప్తిగా ఉంటే ఇంకా పైకి ఎదగడానికి కావలసిన మనోధైర్యం, ఆరోగ్యకరమైన మనసు మనకు సులభంగా లభిస్తాయి. సంతృప్తి నిచ్చెన లాంటిది, పైకి ఎదగడానికి సహాయపడుతుంది. నిచ్చెన లేకుండా పైకి ఎగబాకడం ఎప్పుడూ ప్రమాదమని గుర్తుంచుకోవాలి. ఆనాటి శిష్యులు, పౌలు వారికున్న అనుకూల పరిస్థితులలో, శ్రమల్లో, ఇబ్బందుల్లో దేవుని నిందించకుండా, చింతించడానికి సమయాన్ని ఏమాత్రం వ్యర్థపరచకుండా ఎంతో గొప్ప సువార్త పరిచర్య చేశారు. వారు ఏ స్థితిలో ఉన్న ఆ స్థితిలో సంతృప్తిగా ఉండి ముందుకు పోగలిగారు. 1 తిమోతి 6:6లో సంతుష్టి సహితమైన దైవ భక్తి గొప్ప లాభసాధనమై ఉన్నదని పౌలు చెబుతున్నాడు.

ఇది ప్రతిరోజు మన ధ్యానమై ఉండాలి "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును" ఈ ధ్యానం మనలో నిజమైతే అప్పుడు మనం చెప్పగలం "చింతించకు గాని సంతృప్తిగా, సంతోషంగా, సమాధానంగా ఉండు" (డోంట్ వర్రీ.. బీ కంటెంట్).

**– జి యదార్థుడు, హైదరాబాద్**



# Adding value to God's Treasure

"This doesn't belong to me?" But this is my car. You said this was my birthday gift," complained Joe to his mother, Nancy. He replied, "Yes, you are right; it doesn't belong to you; you are only a caretaker. Take care of this toy and share it with your friends. OK? This toy belongs to God." Nancy was teaching her 4-year-old son a lesson on stewardship.

In the parable of the talent in Matthew 25:14-30, we see that God is the master and we are his stewards, entrusted with his property. Later in the parable, we see the master taking accounts from all three servants. Two produced more and added value to what was given to them, and they were commended. The third servant brought back exactly what was given, and he was reprimanded. It is very clear then that, as stewards, we must add value to what is entrusted to us. What does it mean to add value to God-given money or treasure that we possess in our time? Money can be put to use in broadly three ways: spending, saving, and giving. In all these three things, we must add value and show our master that we were productive.

## Making the Most of Our Needs

Primarily, we spend on our needs, but how do we add value to our spending? Basically, we should spend on our needs and not on things of depreciating value or things that satisfy only our selfish desires. Many people buy items that they don't use very often and end up storing them in a corner of their home. Then comes saving and investing in assets that will grow and compound over time. Saving




**Saving does not imply adding value because of inflation, so investing and beating inflation is what will add value.**

does not imply adding value because of inflation, so investing and beating inflation is what will add value. By doing that, you will build assets that will be useful for you and God's kingdom. If you don't know, learn how to invest and add value, and don't be lazy. The master called the third servant lazy.

### Make the Most of God's Blessing for Your Treasure

All Christians give to church and ministry. Some give religiously, and others give generously. Obviously, those who give religiously are doing it as a duty, but those who give generously are doing it out of love and compassion for the needs of the church and ministry. Giving generously for his kingdom is like storing treasure in heaven. What better value for our money than investing in eternity? This is truly adding value to God's treasures. What treasure have you with you today? God is counting on you to add value to his treasure.

### Make the Most of Your Return to Him

The first step is to make the most of our return and transfer of ownership back to him. He is the rightful owner of everything we have, and you and I are merely stewards. The next step is to add value to his treasure, because you only live once. Then, when you meet the Lord, you will receive a rich welcome, and the Lord will say, "Well done, my good and faithful servant"

**- Franky Fernandes, Hyderabad**

He is a Leadership coach with three decades of experience in the Financial services industry. He is also a financial coach and planner helping families and singles in managing their personal finances.

++++++++

### మార్చి'23 పజిల్ - నహూము గ్రంథము (1-3 అధ్యాయాలు)

అడ్డం: 1. నీనెవె 2. ప్రతికారము 3. ప్రాకారమునకు 7. రోషము 8. చిన్న పిల్లలను 10. ఆకాశ నక్షత్రముల 11. దివిటీల వలె 12. పాదములు 16. పూర్ణ బలము 17. అకాలపు పండ్లు 19. గుమ్మములు 22. గాయము 23. లెబానోను 25. పాదధూళి 26. ఉగ్రత 27. రొమ్ము కొట్టుకొనుచు

నిలువు: 1. నీటి కొలనువలె 3. రథభూషణములు 5. కాడి మ్రాను 6. ఆశ్రయ దుర్గము 9. ప్రధానులు 13. బహు బలముగా 14. శత్రువులు 15. సముద్రమును 17. అగ్నివలె 18. లయకర్త 19. గొంగళి పురుగు 20. ముట్టడి వేయు 21. ఉత్తముడు 24. నోఅమోను

విజేత: మహేశ్వరి, స్టడీ సెంటర్




# ఆకాంక్షల జాబితా...

మూడు సంవత్సరాల క్రితం ఆ ఐసిఐయూలో ఎంతో గొప్ప పరిచర్య జరిగింది, కానీ కోవిడ్ పరిస్థితులను బట్టి రెండు బ్యాచ్‌ల గ్యాప్ వచ్చింది. కాబట్టి మరల మొదటి నుంచి చేసినట్లు క్రొత్త విద్యార్థులను పట్టుకోవలసిన పరిస్థితి. కమిటీ ఇటీవల సమావేశమై సౌవార్తీకరణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించింది. వారు ఏ విధముగానైనా నూతన విద్యార్థులను ఆకర్షించాలనుకున్నారు. మునుపెన్నడూ లేని విధంగా వేదికను అలంకరించాలని ఒకరు సూచించారు. క్యాంపస్ వెలుపల జరిగే సాంస్కృతిక కార్యక్రమాల కంటే ఏమాత్రం తక్కువ కాకూడదని నిర్ణయించారు. ఇది సెల్ఫీ యుగం కాబట్టి, మంచి లైటింగ్‌తో సెల్ఫీ పాయింట్‌లు ఏర్పాటు చేయాలనీ మరొకరు సూచించారు. కళాశాల అధికారులు కూడా హాజరవుతుండడంతో... వారికి మెమెంటోలు ఇస్తే బాగుంటుందని అన్నాడు మరో కమిటీ మెంబర్. వీటన్నింటితో పాటు మరికొన్ని ఇతరత్రా ఖర్చులతో బడ్జెట్ రెండింతలు పెరిగినప్పటికీ, కమిటీ ముందుకు వెళ్ళింది. కార్యక్రమాన్ని గ్రాండ్‌గా చేసింది. ఆశించిన ఫలితము రాక పోయినా, గ్యాప్ తర్వాత మంచి ఆరంభము అనుకోని ఫలితాన్ని పక్కనపెట్టి, ముందుకు సాగింది. ఐతే విచారమేమిటంటే ఆ ప్రోగ్రామ్ అన్ని ప్రోగ్రామ్‌లకు బెంచ్‌మార్క్ లేదా ట్రెండ్‌సెట్టర్‌గా మారింది, తరువాత జరిగే ప్రోగ్రామ్స్ అన్ని ఖర్చుతో సంబంధము లేకుండా, మునుపటి కంటే మెరుగ్గా ఈవెంట్‌లను నిర్వహించడం మొదలుపెట్టింది. ఇది కమిటీ అభిలాషగా మారింది మరియు వనరులను సరిగ్గా వాడుతున్నామా లేదా అని ఆలోచించే సమయం లేనంతగా విద్యార్థి నాయకులు పనిలో నిమగ్నమైయారు. ఇలాంటి పరిస్థితిని చాలా ఇయు, ఇజియఫ్‌లలో చూస్తున్నాము. చాలా కష్టపడుతున్నారు, డబ్బును, వనరులను మరింత వాడుతున్నారు కానీ, మన పరిచర్యని సరిగా ముందు తీసుకెళ్తున్నామా లేదా అని బేరీజు వేసుకోకుండా వారి అభిలాష ప్రకారం ముందుకు తీసుకెళ్తున్నారు.

అదే విధముగా, ఇటీవల జరిగే క్యాంప్స్ లేదా కాంఫరెన్స్‌లను చూస్తుంటే కమిటి ఏర్పాట్లను చేయడంలో ఎటువంటి రాజీ లేకుండా ముందుకు వెళ్లడం చూస్తున్నాము, వారి అభిలాష ఎలా వుందంటే మన విద్యార్థులకు కానీ గ్రాడ్యుయేట్స్‌కు గాని ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అత్యాధునిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, సర్దుబాట్లు లేద అడ్జస్ట్మెంట్‌లు లేకుండా ఉంటే,

తద్వారా వారు పూర్తిగా సెషన్స్‌పై దృష్టి కేంద్రీకరిస్తారనేది అభిప్రాయము. దానితో పాటు రిచ్ ఫుడ్, బిర్యానీ లాంటివి ఇందులో భాగమయ్యాయి, మరో మాటలో చెప్పాలంటే కార్పొరేట్ ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కల్చర్ వచ్చేసిందని అనిపిస్తుంది. వారిది మంచి ఆకాంక్షే ఐనప్పటికీ, ఈ ప్రక్రియలో, మన పూర్వీకులు లేదా మునుపటి తరాల వారు అవలంబించి, అభ్యాసం చేసి నేర్చుకున్న చాలా విషయాలు ఇప్పటి తరం వారు కోల్పోతున్నారెమో అనిపిస్తుంది. ఉదాహరణకి, అందరికి ప్రియమైన స్టాఫ్ సత్కీర్తి గారు తన చేతులతో హై ఫీల్డ్‌లో టాయిలెట్లను శుభ్రం చేయడం గురించి వింటే ఇప్పటికి అదెంతో సవాలుగా అనిపిస్తుంది, ఈ రోజుల్లో ఇలాంటివి వినడం, చూడడం చాలా అరుదుగా కనిపిస్తుంది. బాగా స్థిరపడిన గ్రాడ్యుయేట్లు ఫ్లోర్‌లను శుభ్రం చేయడం, విద్యార్థులతో పాటు వారి పిల్లలతో కలిసి నేలపై పడుకునేలా సర్దుబాటు చేసుకోవడం, ఇలాంటివి విద్యార్థులు వారి కళ్ళతో చూస్తే, ఇది మన క్యాంప్స్‌లో కాన్ఫరెన్స్‌లో వారి అనుభవమైతే దాని ప్రభావమే వేరు. ఇది వారి జీవనశైలిపై కూడా చాలా ప్రభావం చూపుతోంది. ఈ విలువలు చదివితేనో లేదా చెబితేనో వచ్చేవి కాదు, చూస్తూ నేర్చుకొనేవి. మంచి వసతులు కల్పించాలి అనే అభిలాష వలన మన ప్రస్తుత విద్యార్థులు ఇలాంటివి కోల్పోతున్నారేమో అని గ్రహించాల్సిన అవసరమెంతో ఉన్నది. ఒకవేళ ఆలా చేయకపోతే చాలా సోఫిస్టికేటెడ్ తరమునూ మరియు దర్శనము సరిగా అందిపుచ్చుకొని అధునాతన తరమును చూస్తాము, చివరకు వారు క్యాంపస్ నుండి బయటికి వచ్చిన తర్వాత లేదా ఇతర ప్రదేశాలకు వెళ్లిన వెంటనే వారు పరిచర్యకు అనుసంధానము కాక, కనీసం సహవాసంలో చేరడానికి ప్రయత్నించకుండా ఉండిపోతున్నారు, కాల క్రమేణా లోకములో కలిసిపోతున్నారు.

**ఆకాంక్షల జాబితాను సవరించాలి**

విద్యార్థులు ఇప్పుడిప్పుడే వస్తున్నారు కాబట్టీ, అసలు నామమాత్రపు రిజిస్ట్రేషన్ల రుసుము కూడా పెట్టొద్దని, విద్యార్థులు కొంచెం భారంగా ఫీల్ అయ్యి అసలకే రాకుండా వుంటారని భయము. మొదట్లో ఇలా చేసి తరువాత వారికి దేవుని పరిచర్యకి ఇవ్వడం గురించి నేర్పుదామని ఆకాంక్ష. కానీ, విచారకరమైన విషయమేమంటే ఇచ్చేది నేర్పించేది, నేర్చుకొనేది రెండు కష్టమైపోతున్నాయి. విద్యార్థులు గ్రాడ్యుయేట్స్ అవుతున్నారు. దేవుని మహా కృపను బట్టి మంచి ఉద్యోగాలు వస్తున్నాయి కానీ పరిచర్యకు ఇవ్వాలనే మనసు వారికి రావడం లేదు ఎందుకంటే ఆ విషయంలో వారు తర్ఫీదు చేయబడడం లేదు. పరిచర్య అవసరాలు గురించి అంతగా పట్టించుకోవడం లేదు, వారు విద్యార్థులుగా వున్నప్పుడు అవసరాలు ఎలా తీర్చబడ్డాయో ఆలోచించడం లేదు.

ఇతర సందర్భాల్లో, మన విశ్వాస విధానం పై విద్యార్థులకు తగినంత బోధన మరియు అవగాహన ఉన్నప్పటికీ, విద్యార్థిగా ఉన్నప్పుడు నుండే దేవునికి ఇవ్వడం సాధన చేయాలని, కొంత సేవ్ చేసి లేదా కొన్ని ఖర్చులు తగ్గించుకుని దేవునికి ఇవ్వాలని నేర్పించబడిన కూడా, సీనియర్ విద్యార్థులు కూడా దేవుని పరిచర్యకి ఇవ్వడమనేది మన పరిచర్య దర్శనంలో ఒక భాగమని, దాని ద్వారా వచ్చే ఆనందం పొందాలని వారి అభిలాషగా పెట్టుకోలేక పోతున్నారు. వారి ప్రాధాన్యత జాబితా పూర్తిగా భిన్నంగా ఉంటుంది, తమ స్నేహితుల విహారయాత్రలు, బర్త్‌డే బాష్‌లు, డిన్నర్ పార్టీలు, ఫ్రెషర్స్ ఈవెంట్‌లు మొదలైన వాటి కోసం ప్రణాళికాబద్ధంగా చాలా పొదుపు చేసినప్పటికీ, ఇలాంటి సీరియస్‌నెస్ ఇవ్వడములో రావడం లేదు లేదా మరో మాటలో చెప్పాలంటే పరిచర్యకి ఇవ్వడం అనేది వారి ఆకాంక్షల జాబితాలోకి రావడం లేదు.

అనేక సందర్భాల్లో మనం చూస్తున్నట్టు, మన ప్రాధాన్యత జాబితా మెటీరియలిజం వైపు వెళుతుంది కానీ, జాగ్రత్తగా ఆలోచించి అడుగులు వేసే పరిస్థితి కనుమరుగైయింది. భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నారు కానీ మనము అనుసరించే విధానము లేక మన ప్రాధాన్యత దేనికి ఇస్తున్నాము అనేది పరిశీలించుకోవాల్సిన సమయం వచ్చింది. ఇప్పటి విధానాలతో నిజంగా

ఆశించిన ఫలితాలను చూస్తున్నామా లేదా దేవుడు ఇచ్చిన మరియు కష్టపడి సంపాదించిన డబ్బు లేదా మన సభ్యుల వనరులను ఖర్చు చేసే విషయంలో ఇంకొంత జాగ్రత్తగా, మంచి ఫలితాలను పొందే విధంగా చేయవచ్చా? ఈ ప్రక్రియ అన్నింటిలోనూ క్రీస్తును పోలిన, నిబద్ధతతో, వినయపూర్వకంగా, ఎక్కడికి వెళ్లినా నక్షత్రాలుగా మెరిసిపోయే విద్యార్థి నాయకులను తయారు చేస్తున్నమా లేదా అని గమనించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

## సామర్థ్యాలను వెలికి తీయాలి

"సాయంకాలమైనప్పుడు శిష్యు లాయనయొద్దకు వచ్చి ఇది అరణ్యప్రదేశము, ఇప్పటికే ప్రొద్దు పోయెను, ఈ జనులు గ్రామములలోనికి వెళ్లి భోజనపదార్థములు కొనుక్కొనుటకై వారిని పంపివేయమని చెప్పిరి. యేసువారు వెళ్లనక్కరలేదు, మీరే వారికి భోజనము పెట్టుడని వారితో చెప్పగా. వారు ఇక్కడ మనయొద్ద అయిదు రొట్టెలును రెండు చేపలును తప్ప మరేమియు లేదని ఆయనతో చెప్పిరి" (మత్తయి 14:15-17). అనేక సంగతులు బోధించిన తర్వాత, చాలా ఆలస్యం అయినందున, అక్కడ ఉన్న ప్రజలు కూడా ఆకలితో ఉన్నారు. యేసుక్రీస్తు వారితో, గ్రామములలోనికి వెళ్లి ఏదైనా తినండి అని చెప్పి ఉండవచ్చు. అయితే ఆ జనసమూహానికి భోజన ఏర్పాట్లు చేయమని శిష్యులకు చెప్పారు. వారు నిజంగా క్లూలెస్‌గా మరియు ఆ సమయంలో ఆహారాన్ని ఏర్పాటు చేయడం అసాధ్యమని అనుకున్నారు. వారు గ్రామములలోనికి వెళ్లి అందరికీ సరిపోయేలా అంత ఆహారమూ కొనలేరు. అక్కడ ఉన్న ఒక బాలుడి దగ్గర కేవలం 2 చేపలు మరియు 5 రొట్టెలు ఉన్నాయి, అవి అతనికి మాత్రమే సరిపోతాయి. చక్కగా తిని ఆకలి తీర్చుకోవచ్చు, ఎవరు కూడా అడగటానికి లేదు. కానీ అతను వాటిని ఇవ్వాడానికి ముందుకు వచ్చాడు. మిగిలిన కథ మనకు తెలుసు. అనేకమంది భోజనం చేసిన తర్వాత, 12 గంపలు మిగిలాయి. దేవుడు ఆ పిల్లవాడి చిన్న సమర్పణని ఆశీర్వదించాడు మరియు అందరికీ సరిపోయేలా చేశాడు. ఇప్పటి, విద్యార్థులు ఖచ్చితంగా ఈ బాలుడి పాత్రను పోషించగలరు, మనము పరిచర్యకు అందించే చిన్న చిన్న కానుకలు పరిచర్యకు ఆశీర్వాదంగా ఉంటాయి. చివరికి, యేసు శిష్యులకు మిగిలిపోయిన వాటిని సేకరించమని చెప్పి, వనరులను వృధా చేయకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని వారికి నేర్పించినట్లు చూస్తాము. దేవాది దేవుని శిష్యుల ముగా, దేవునిచే ఇవ్వబడిన ఈ విద్యార్థుల పరిచర్యలో బాధ్యతగలగిన వ్యక్తులంగా, దేవుడు మనకొక మంచి మోడల్‌ని చూపించినట్లు, మంచి ప్రాధాన్యతలు కలిగి పరిచర్యను ముందుకు తీసుకొని వెళ్ళాలి. మనము తప్పకుండా మంచి సదుపాయాలు కలిపించాలి కానీ దేవుడిచ్చిన వనరులను వాడే విషయాలలో బహు జాగ్రత్త వహించాలి. నిజముగా మనము పరిచర్య కోసం మన ధనాన్ని, వనరులను ఎంతవరకు వ్యయం చేస్తున్నాం? ఐతే అది విద్యార్థులను క్రీస్తు సారూప్యములోనికి మార్చడానికి ఎంత వరకు ఉపయోగపడుతోంది? తద్వారా రాబోయే తరాలకు అంతగా ఉపయోగపడేదిగా వుంటుందా లేక ఏదో విధంగా ఖర్చు పెట్టేస్తున్నామా? ఎన్ని కార్యక్రమాలు మనము పెట్టాము అని లెక్క పెట్టుకుంటూ మనకు మనము తీరిక లేకుండ వున్నామా? లేక ఇంతకు ముందు వున్నా కమిటీతో పోలిస్తే మంచి సదుపాయంతో కార్యక్రమాలు జరిపినామా లేదా అని చూసు కుంటున్నామా?

## ప్రాధానత్యలను సరిచూసుకోవాలి

"వారు యాసోనునొద్దను మిగిలినవారియొద్దను జామీను తీసికొని వారిని విడుదల చేసి" (అపొ. కార్య 17:9). పౌలు మరియు సీల థెస్సలొనీకలో ప్రవేశించినప్పుడు, ప్రజలకు సువార్త అందించడం కోసం, యాసోను తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి వారిని తన ఇంటికి ఆహ్వానించాడు. చాలా మంది వారి బోధలు విని దేవుని వైపు తిరగడం యూదులకు నచ్చలేదు. వారు గుంపుగా ఏర్పడి నగరంలో అల్లర్లు లేవనెత్తారు. చివరికి, అధికారులు పౌలు మరియు సీలను కనుగొనలేకపోయినప్పుడు, వారు యాసోను

మరియు ఇతర సోదరులను బంధించారు. యాసోను తన డబ్బు లేదా ఆస్తిని పూచికగా ఉంచాడు. సువార్తను వ్యాప్తి చేయడంలో పెట్టుబడి పెట్టడం కంటే ముఖ్యమైనది ఏమీ లేదని అతను భావించాడు, అవసరమైతే ప్రాణం పెట్టడానికి కూడా సిద్ధపడ్డాడు. ఈ తరంలో కూడా ఇలాంటి మనస్తత్వం ఉన్న వారు కావాలి. మన ధనాన్ని, వనరులను ఎక్కడ పెట్టుబడి పెడుతున్నాం? మన చుట్టూ ఉన్న ప్రపంచం వింతగా లేక వెర్రిదిగా మారుతుంది, మనం సంపాదించడానికి కంటే ముందుగానే అది మనల్ని ఖర్చు చేయమని బల వంతం చేస్తుంది, మరియు నో-కాస్ట్ ఇయంఐ, జీరో వడ్డీ, జీరో డౌన్ పేమెంట్ మొదలైన ఆఫర్‌లు మన వారిని కూడా ఆకర్షిస్తున్నాయి. బిగ్ బిలియన్ డే, ఈ సేల్ ఆ సేల్ మరియు భారీ ప్రైస్ డ్రాప్ అని అదోక టెంప్టేషన్‌గా మారింది. కాబట్టి, నెలాఖరులో ఈ కమిట్‌మెంట్‌లతో రోజువారీ ఖర్చుల కోసం ఇంటిని నడిపించడం కూడా చాలా టైట్ అవుతుంది. దీనివల్ల తాత్కాలిక అవసరాలు వస్తే మనం దేవుని పరిచర్యకు ఎలా ఇవ్వగలం? మెటీరియలిజం వలన తోటివారి ఒత్తిడి ఈ రోజుల్లో న్యూ నార్మల్ అయింది. మనం కూడా దీనికి మినహాయింపు కాదు, మన ఆర్థిక స్తోమత మద్దతు ఇస్తుందా లేదా అని ఆలోచించము. రెండు లేదా మూడు ప్లాట్లు కొనడం, చాలా ఆస్తులు సంపాదించడం, సౌకర్యవంతమైన జీవనశైలిని కలిగి ఉండాలనే లక్ష్యంతో ఈ తరం కొత్త అభిలాషతో ముందుకు వెళ్తుంది. ఈ ప్రక్రియలో మనం నిజమైన దేవుడు ఉద్దేశించిన జీవితాన్ని కోల్పోతున్నాము.

ఇంతకు ముందు ఏదైనా కొంటున్నట్లయితే, అది వ్యక్తిగత వినియోగానికే కాకుండా పరిచర్యకు కూడా ఎంతవరకు మేలు చేస్తుందని మన పెద్దలు ఆలోచన చేసేవారు. పరిచర్యకు ఉపయోగమే మొదటి ప్రాధాన్యత. చాలా సందర్భాలలో మన గ్రాడ్యుయేట్లు పరిచర్య వేగవంతము కావాలంటే, బైక్ ఉంటే బాగుంటుందని కొనేవారు తద్వారా ఎక్కువ బైబిల్ స్టడీలకు హాజరు కావచ్చని, విద్యార్థులను ఎక్కువ కల వడానికి ఈజీగా వుంటుందని, వారికి అప్పుడు అవసరం లేకున్నా తీసేవారు. అదే విధంగా గ్రాడ్యుయేట్లు, కుటుంబాలు కూడా దేవుని రాజ్యాన్ని నిర్మించే వాటి కోసం ఖర్చు చేసేవారు, అయితే ఆ సమయంలో వారికి అది అవసరం లేకున్నా, కొన్ని సార్లు కుటుంబ అవసరాలను కూడా త్యాగం చేయడం లేదా వారి స్వంత అవసరాలను వాయిదా వేసుకోవడం చేసేవారు.

పౌలు 1 తిమో 6:18-19లో చెప్పిన విధముగా, "వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాల మునకు మంచి పునాది తమకొరకు వేసి కొనుచు, మేలుచేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యము గలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలె నని వారికి ఆజ్ఞా పించుము" మనము కూడా మన ప్రాధాన్యత మరియు అభిలాష ఎలా వున్నాయో బేరీజు వేసుకోవాలి. మన ప్రాధాన్యత ఇక్కడ దేవుని రాజ్యాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఉందా లేదా ఇక్కడ మన తాత్కాలిక స్థానాలు పెంచుతుందా జాగ్రత్తగా చూసుకోవాలి.

### ముగింపు

సామెతలు 23:23 లో చెప్పినట్లు "సత్యమును అమ్మివేయక దాని కొనియుంచు కొనుము జ్ఞానమును ఉపదేశమును వివేకమును కొనియుంచు కొనుము" దేవుని రాజ్యము యొక్క జ్ఞానమును సంపాదించుకోవడములో మన వనరులను పూర్తిగా ఉపయోగిస్తున్నామా లేదా అనేది చాలా ముఖ్యం. మన ప్రోగ్రామ్‌లు లేదా వ్యక్తిగత వస్తువులు, మన వనరులను ఎక్కడ ఖర్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నామో మన ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. విద్యార్థులను నిజ శిష్యులనుగా లేక ఆయనను పోలిన నాయకుల నుగా తీర్చిదిద్దడంలో మన అభిలాషలు, ఫలితాల ను సరిచూసు కోవడానికి నిజంగా ఇది సరైన సమయం. ప్రభువు మనకు అట్టి కృపను ప్రసాదించుగాక.

– దాసరి అనీల్,
హైదరాబాద్



# డేవిడ్ లివింగ్ స్టన్

## (1813 -1873)

## చీకటి ఖండంలో క్రీస్తు వెలుగును నింపిన మహనీయుడు

డేవిడ్ లివింగ్ స్టన్ 19వ శతాబ్దానికి చెందిన స్కాటిష్ మిషనరీ, ఆఫ్రికా ఖండంలో అనేక ప్రదేశాలను కనుగొన్న అన్వేషకుడు మరియు వైద్యుడు. ఆఫ్రికా ఖండంలో బానిస వ్యాపారాన్ని రద్దు చేయటంలో, స్థానిక ఆఫ్రికన్ల హక్కులను కాపాడటంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆఫ్రికాలో లివింగ్ స్టన్ సాహసయాత్రలలో 1854 లో నైలు నది మూలాన్ని కనుగొనే ప్రయత్నం, విక్టోరియా జలపాతం, ఆఫ్రికా ఖండంలోని అనేక మారు మూల ప్రాంతాలను అన్వేషించడానికి ఆయన చేసిన ఇతర ప్రయాణాలు ఉన్నాయి.

### బాల్యం మరియు విద్యాభ్యాసం

డేవిడ్ లివింగ్ స్టన్ 1813లో స్కాట్లాండ్‌లోని బ్లాంటైర్(Blantyre) అనే పట్టణంలో జన్మించాడు. లివింగ్ స్టన్ తల్లిదండ్రులు నీల్ లివింగ్ స్టన్ మరియు ఆగ్నెస్. వీరు కార్మిక తరగతికి చెందినవారు. అతని తండ్రి టీ డీలర్ మరియు ఆదివారం పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేసేవాడు. అతడు బైబిల్స్ మరియు క్రైస్తవ సాహిత్యాన్ని తన తీరిక సమయంలో పంచిపెట్టేవాడు. ఆయన వేదాంత శాస్త్రం మరియు మిషనరీ సంస్థల గురించిన పుస్తకాలను విస్తృతంగా చదివేవాడు. దీని ప్రభావంతో డేవిడ్ లివింగ్ స్టన్ బాల్యం నుండే ఆసక్తి గల పాఠకునిగా మారాడు. అతడు ప్రకృతి మరియు సైన్స్‌కు సంబంధించిన పుస్తకాలు కూడా ఎక్కువగా చదివేవాడు. కాని సైన్స్ పుస్తకాలు క్రైస్తవ్యాన్ని అణగదొక్కుతాయని అతని తండ్రి భావించేవాడు. అతని తల్లి ఎంతో దైవ భక్తి కలిగిన స్త్రీ. ఎల్లప్పుడూ సౌమ్యత కలిగి సహనంతో ఉండేది. రెండు గదుల చిన్న యింటిలో ఏడుగురు కుటుంబ సభ్యులతో ఉండే వారి గృహాన్ని ఆమె సమర్థవంతంగా నిర్వహించేది.

డేవిడ్ స్థానిక ఐరిష్ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. తగినంత వయస్సు వచ్చిన వెంటనే అతను కుటుంబ పోషణకు సహకరించవలసి వచ్చింది. పదేళ్ళ వయస్సులో పత్తిమిల్లులో ఉదయం ఆరు నుండి సాయంత్రం ఎనిమిది గంటల వరకు పనిచేసేవాడు. ఎనిమిది

నుండి పది గంటల సమయంలో తెరచి ఉండే సాయంకాల పాఠశాలలో తన చదువును కొన సాగించాడు.

పరిమిత ఆర్థిక వనరులు ఉన్నప్పటికీ లివింగ్ స్టన్ తన విద్యను కొనసాగాలని నిశ్చయించుకున్నాడు. మెడిసన్ మరియు కెమిస్ట్రీని అభ్యసించడానికి గ్లాస్గోలోని ఆండర్సన్ కళాశాలలో చేరాడు. కాంగ్రిగేషనల్ చర్చి పాస్టరు మరియు బానిసత్వ వ్యతిరేకంగా ప్రచారం చేసే రిచర్డ్ వార్డ్ లా యొక్క వేదాంత ఉపన్యాసాలకు హాజరవుతూ గ్రీకు భాషను కూడా అభ్యసించాడు. లివింగ్ స్టన్ సైన్స్ మరియు మెడిసన్ లో మంచి గుర్తింపు పొందాడు. 1840లో గ్లాస్గో లోని ఫిజీషియన్స్ మరియు సర్జన్స్ ఆఫ్ ఫ్యాకల్టీ (రాయల్ కాలేజ్) లైసెన్స్ పొందాడు.

**ఆఫ్రికా దేశానికి మిషనరీగా పిలుపు**

అతడు తన బాల్యం నుండి చైనా దేశానికి మెడికల్ మిషనరీగా వెళ్ళాలనే ఆశయాన్ని కలిగి ఉండేవాడు. దేవుడు తనను నడిపించకున్నా తన స్వయం పోషణతో చైనాదేశానికి వెళ్లాలని ఆశిస్తూ లండన్ మిషనరీ సొసైటీకి దరఖాస్తు చేసుకున్నాడు. కాని ఆ సమయంలో ఇంగ్లండ్ మరియు చైనా దేశాల మధ్య యుద్ధం కారణంగా చైనా ద్వారాలు మూసి వేయబడ్డాయి. అదే సమయంలో ఆఫ్రికా దేశంలో మిషనరీ పరిచర్య చేస్తున్న మోఫాట్ అనే మిషనరీ పిలుపుకు స్పందించి అక్కడ సేవలో పాల్గొనడానికి 1840 డిసెంబర్ 8న బయలుదేరాడు. 3 నెలల నౌకా ప్రయాణంలో అతడు నావికా శాస్త్రాన్ని కెప్టెన్ ద్వారా తెలుసుకున్నాడు. ఈ పరిజ్ఞానం అతనికి ముందు దినాలలో మధ్య ఆఫ్రికాను అన్వేషించుటలో ఎంతగానో సహాయపడింది.

కేప్ టౌన్ నుండి 600 మైళ్ళ దూరంలో గల రాబర్ట్ మోఫాట్ యొక్క ప్రఖ్యాత మిషనరీ స్థావరమైన కురుమాన్ కు చేరాడు. “ఉదయకాలం నేను నా యింటి వరండాలో నిలబడి ఉత్తరం వైపు చూసాను. యేసు క్రీస్తు గురించి ఎన్నడూ వినని వెయ్యి గ్రామాల నుండి తెల్లని పొగలు రావడం చూసాను. ఈ ప్రజలంతా క్రీస్తు లేకుండా, దేవుడు లేకుండా ప్రపంచంలో నిరీక్షణ లేకుండా ఉన్నారు” అని దేవిడ్ తెలిపాడు. ‘క్రీస్తు లేని వెయ్యి గ్రామాల నుండి పొగ’ ఈ మాటలను లివింగ్ స్టన్ ఎన్నడూ మరువలేదు. అతడు మిషనరీ స్థాపకుడైన రాబర్ట్ మోఫాట్‌తో ఉత్తరాన ఉన్న ఈ వెయ్యి గ్రామాలను క్రీస్తు సువార్తతో సంధించాలనే తన ఆశయాన్ని తెలియ జేసాడు. అతని అంగీకారంతో 1843 లో తన ప్రయాణాన్ని కొనసాగించి మబోట్సా (Mabotsa) అనే లోయ ప్రదేశానికి చేరాడు.

అతని మిషనరీ ప్రయాణాలలో ఒకమారు సింహం యొక్క దాడి నుండి తృటిలో తప్పించు కున్నాడు. ప్రక్కనే ఉన్న మెబాల్వే (Mebalwe) స్థానిక ఉపాధ్యాయుడు రక్షించకుంటే అతను మరణించేవాడు. కాని అతని ఎడమ ముంజేయి తీవ్రంగా గాయపడి జీవితాంతము బాధించింది.

**మేరి మోఫాట్‌తో వివాహము మరియు కుటుంబంగా పరిచర్య**

మబోట్సా ప్రాంతంలో పరిచర్యను విజయ వంతంగా ముగించుకొని కురుమాన్ స్థావరానికి తిరిగివచ్చాడు దేవిడ్. అతడు సింహం దాడి యొక్క గాయాల నుండి కోలుకున్న పిమ్మట మేరీ మోఫాట్ తో అతని వివాహం జనవరి 9, 1845 లో జరిగింది. వారిరువురు మబోట్సా నందు ఒక సవత్సరం పాటు సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని గడిపారు. ఆ తరువాత వారు కోలోబెంగ్ (Kolobeng) అను ప్రాంతానికి వెళ్ళారు. ఆ ప్రాంతంలో గడిపిన దినాలు తన జీవితంలో ఆనందకరమైన క్షణాలుగా పేర్కొంటాడు కాని తన బిడ్డలతో ఎక్కువ సమయం గడపలేకపోయాననే వేదన అతనికి ఉండేది. ఆ ప్రాంతంలో ఉండే బక్వేయిన్స్ (Bakwains) జాతి నాయకుడు ‘సెచెలె’ క్రీస్తు సువార్తకు స్పందించాడు. “మీ పితరులు మా పితరుల వద్దకు వచ్చి ఈ సువార్తను ఎందుకు బోధించలేదు? ఈ సువార్తను ఎందుకు మీతోనే ఉంచుకున్నారు?” అని ప్రశ్నించాడు. అతడు క్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించాడు.

వారు ఆ ప్రదేశం విడచి కలహారి ఎడారికి ఉత్తరాన ఉన్న జాంబేజీ ప్రాంతానికి తరలి వెళ్లారు. ఈ ప్రాంతం కేప్ టౌన్‌కు దాదాపు 1500 మైళ్ళ దూరంలో ఉంది. ఆ తర్వాత లివింగ్ స్టన్ తన భార్య, నలుగురు పిల్లలను స్కాట్లాండ్‌కు పంపించాడు. 1852లో లివింగ్ స్టన్ ఆఫ్రికా ఖండాన్ని అన్వేషించడానికి తన యాత్రను ప్రారంభించాడు.

## లివింగ్ స్టన్ యొక్క సాహసయాత్రలు మరియు అన్వేషణలు

1851లో దక్షిణ ఆఫ్రికాలోని కలహరి ఎడారి ని అన్వేషించి నగామి (Ngami) సరస్సును కనుగొన్నాడు. రాయల్ జియోగ్రాఫికల్ సొసైటీ వారిచే అన్వేషకునిగా గుర్తించబడ్డాడు.




1853లో ఎగువ జాంబేజీ నదిపై పరిశోధనకు నాయకత్వం వహించాడు. అక్కడ ఉన్న లిన్యాంటి గ్రామానికి వెళ్ళాడు. ఇక్కడ ఉన్న కోలోలో జాతి నాయకుని సహాయంతో తీరానికి వాణిజ్య మార్గాలను పరిశోధిస్తూ పోర్చ్ గీస్ నగరం లువాండా చేరుకున్నాడు.

1854లో లిన్యాంటి గ్రామానికి తిరుగు ప్రయాణంలో మోసి-ఓ-తున్యా (ఉరుములు మెరుపుల పొగ) జలపాతాన్ని కనుగొన్నాడు.

1855 లో విక్టోరియా జలపాతం కనుగొనడంతో సహా 1858-1864లో అతను ప్రస్తుత జాంబియా, అంగోలా మరియు టాంజానియా ప్రాంతాన్ని అన్వేషించాడు. విక్టోరియా జలపాతాన్ని చూసిన మొదటి యూరోపియన్ లివింగ్ స్టన్, దానికి విక్టోరియా రాణి పేరు పెట్టాడు మరియు ఆఫ్రికా ఖండం యొక్క వెడల్పును దాటిన మొదటి వ్యక్తి కూడా లివింగ్ స్టన్.

1866-1873లో తన చివరి పరిశోధన యాత్రలు చేసాడు మరియు పాశ్చాత్య భౌగోళిక శాస్త్రానికి సంబంధించిన అనేక అన్వేషణలు చేశాడు. ఆఫ్రికా ఖండంలోని అనేక ప్రాంతాలను, నదులను కనుగొన్నాడు.

అతని సాహసాలు మరియు ఆవిష్కరణలకు లివింగ్ స్టన్‌కు అనేక పతకాలు లభించాయి, వీటిలో 1857లో రాయల్ జియోగ్రాఫికల్ సొసైటీ ఫౌండర్స్ గోల్డ్ మెడల్ మరియు 1864లో రాయల్ సొసైటీ ఆఫ్ ఎడిన్ బర్గ్ యొక్క బ్రూస్ మెడల్ ఉన్నాయి. అతను 1864లో రాయల్ సొసైటీ ఫెలోగా కూడా నియమించబడ్డాడు.

## డేవిడ్ లివింగ్ స్టన్ మరణం

డేవిడ్ లివింగ్ స్టన్ 60 సంవత్సరాల వయస్సులో 1873 మే 1న ప్రస్తుత జాంబియాలోని బాంగ్ వేలు సరస్సుకి ఆగ్నేయంగా ఉన్న చిటంబో గ్రామంలో తన చివరి దినాలు గడిపాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మలేరియా మరియు అంతర్గత రక్తస్రావం కారణంగా మరణించాడు. అతని నమ్మకమైన అనుచరులు చుమా మరియు సుసీ నేతృత్వంలో అంత్యక్రియలను జరిపించారు. వారు అతని గుండెను తీసివేసి అతడు మరణించిన ప్రదేశానికి సమీపాన గల చెట్టు క్రింద పాతిపెట్టారు. ఆ ప్రాంతం ప్రస్తుతం లివింగ్ స్టన్ మెమోరియల్ స్థలముగా పిలువబడుచున్నది. అతని మృతదేహం మరియు ఆయన పుస్తకాలు, ఉపయోగించిన వస్తువులు బ్రిటన్‌కు పంపారు. లండన్‌లోని రాయల్ సొసైటీ ప్రధాన కార్యాలంలో ఉంచబడిన పిమ్మట వెస్ట్ మినిస్టర్ అబ్బేలో ఖననం చేశారు.

## ముగింపు

లివింగ్ స్టన్ రచనలు, పత్రికలు బానిసత్వ నిర్మూలనకు మద్దతు నిచ్చాయి. ఆయన అన్వేషణలు బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణపై గొప్ప ప్రభావం చూపింది. ఆఫ్రికన్లకు విద్య, ఆరోగ్య సంరక్షణ లభించడానికి అతని అన్వేషణలు తోడ్పడ్డాయి. ఆయన క్రైస్తవ మిషనరీలు అంకిత భావంతో పనిచేయడాన్ని ప్రోత్సహించాడు. అతను తన జర్నల్‌లో ఇలా వ్రాశాడు "క్రీస్తు రాజ్యానికి సంబంధించి తప్ప, నాకు కలిగి ఉన్న దేనికీ విలువ ఇవ్వను. ఏదైనా రాజ్యం యొక్క ప్రయోజనాలను ముందుకు తీసుకు వెళ్ళాలంటే, ఇవ్వడం లేదా ఉంచడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. నిత్యత్వంలో నేను నిరీక్షిస్తున్న రాజ్యం యొక్క కీర్తిని చాటడానికి నేను ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను". డేవిడ్ లివింగ్ స్టన్ జీవితం ద్వారా ఉత్తేజితులై ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది యవ్వనులు మిషనరీలుగా క్రీస్తు సేవకు సమర్పించుకున్నారు. ఇంకనూ క్రీస్తును ఎరుగని ప్రాంతాలకు వెళ్లి సువార్త ప్రకటించడానికి ఇదే మంచి తరుణం. ప్రయాస పడదాం, భూదిగంతాలకు దేవుని రాజ్య సువార్తను ప్రకటించడానికి ముందుకు కదులుదాం.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**- రూత్ వినయ్, హైదరాబాద్**

SPECIAL

# DEATH AND RESURRECTION OF JESUS

## The Ultimate Joy and Hope for all phases of our Life

The resurrection hope is what sustains us from the very beginning; having hope makes all the difference in the face of death. We do not merely have a generic hope for the resurrection of the dead, but rather one that is concretely based on faith in the resurrection of Jesus from the dead. Our attitude towards death should be determined by our attitude towards Jesus Christ's death. Along with salvation itself, the implication of our salvation is to enjoy and experience the ultimate joy and hope in all phases of our lives.

**1) The joy of salvation**

Christ's death and resurrection are the evidence of our justification, the cause of our sanctification, and the pledge of our glorification. It is the hope of our eternal and complete victory and the door of hope that will make you sing and triumph over death (1 Cor 15:55). We have Christ's death as the door of hope to overcome our sins. He has likewise overcome death and the grave.



**2) The joy of sufficiency**

The resurrection is sufficient for any and every problem we face. The resurrection of Jesus Christ is enough. The reason for this truth is not difficult to see. If death is the greatest problem we face and death is not prevented in any other way, then the resurrection's victory over the grave solves our greatest problem. And if resurrection reverses death's fatal blow by bringing us to new life in Christ, then it follows that the same God who gives us resurrection life has the power to help us with any lesser trauma or trial. And so, our hope is not found in bargaining with death or denying its existence; rather, we cling to Jesus Christ, who died and rose again, who has made a way for us to have a life that is everlasting.

**3) The joy of relevance**

Some of us feel dead inside. Some of us are going broke, and you have lost hope. Some of us do not even know if we believe in God anymore. Some of us have wounds from the past that we think will never heal. Some of us feel your marriage is dead and should probably be buried. Some of us are so down on ourselves that we do not even want to go on living. Some of us are struggling with a sin or an addiction—drugs, alcohol, sex, pornography, gambling, etc. Some of us have believed and prayed for something for a long time, and you have given up hope of ever receiving an answer.

The power of the resurrection of Jesus will change every situation and phase of our lives and give us hope to live. But it is also a life in the power of Christ's resurrection (Phil 3:10). Resurrection power gives us a new identity in Christ. In His great mercy, He has given us new birth into a living hope through the resurrection of Jesus Christ from the dead. We are born into a new way of life. We are born into a new family called the family of God.

**- Gabriel, Staff, Hyderabad**





# ఖజానా కహాని

ఒక పెద్దాయన ఊరి జనంతో ఇలా అన్నాడు. మీ ఊరి చివరన తవ్వండి,“ మీ తాతలు దాచిన బంగారం దొరుకుతుంది”. ఊరి చివరకు వెళ్ళి జనమంతా తవ్వడం మొదలు పెట్టారు. రోజులు, వారాలు గడుస్తున్నాయి... తవ్వుతూనే ఉన్నారు. రోజూ ఉదయాన్నే వచ్చి సాయంత్రం దాకా కష్టపడి తవ్వుతున్నారు. కానీ ఏమి దొరకలేదు. ఆ పెద్దాయన జనం తవ్వుతున్న చోటికి వచ్చి చూశాడు. ఇంకా తవ్వాలి అన్నాడు. జనం ఇంకా తవ్వారు. అప్పుడది చెరువులా తయారయ్యింది. ఇక ఆపండి బంగారం దొరికింది అన్నాడు. జనం ఆయన్ని వింతగా చూశారు. మీరు బంగారం కోసం చెరువును తవ్వారు. ఈ చెరువు నిండితే బంగారు పంటలే పండుతాయి. మనమూ, మనతో పాటు, ఊరి ప్రజలు, పశువులు, పక్షులు బతుకుతాయి. నెర్రెలు విడిచిన నేలంతా పచ్చదనం పరుచుకుంటుంది అన్నాడు నవ్వుతూ. జనం అతని తెలివికి ఆశ్చర్యపోయారు. నీటి కోసం కటకటలాడే తమ ఊరు బాగుపడబోతున్నందుకు ఆనందపడ్డారు అందరూ.

ఈ కథ చదువుతున్నంత సేపు ఎంతో ఆసక్తిగా, ఆహ్లాదంగా అన్పించింది. కథ చిన్నదే అయినా దాని నుండి నేర్చుకోవలసింది ఎంతో ఉందని అన్పించింది నాకు. ఆ పెద్దాయన ఎంతో నేర్పుగా ఆ ఊరి వారి సమస్యను ఊరి ప్రజలతోనే పరిష్కారం గావించాడు. ఆ ఊరి ప్రజలు కూడా ఆ దాచబడిన నిధి కోసం ఎంతో ఓర్పుతో తవ్వారు. ఎక్కడా వెనక్కి తగ్గకుండా తవ్వారు పట్టుదలతో. ఇంకా... ఇంకా తవ్వారు. నిజమైన నిధిని కనుగొన్నారు. ఆ ఊరి జనం మధ్య నేను ఉన్నట్టు ఊహించుకున్న. చెరువు నిండి, దాని నుండి వచ్చే చల్లని గాలికి నా శరీరం పులకరించినట్లయ్యింది. చెరువు గట్టుకున్న చెట్లపై రకరకాల పక్షులు చేసే కిలకిలరావాలకు నా హృదయం సేదదీరినట్లయ్యింది.

ఆ కథ చదివి రెండు రోజులు కావస్తూవుంది. అయినా ఆ చెరువు నిండి దానినుండి వచ్చే చల్లటి

గాలి నన్ను స్పర్శిస్తూనే ఉంది. ఈ కథ నన్నెందుకు ఇంత ప్రభావితం చేసిందో నేను ఖచ్చితంగా చెప్పలేను గాని, యేసు క్రీస్తు చెప్పిన ఉపమానం నా మదిలో మెదిలింది.

"పరలోక రాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలి ఉన్నది. ఒక మనుష్యుడు దాని కనిగొని దాచిపెట్టి, అది దొరికిన సంతోషములో వెళ్ళి తనకు కలిగినదంతయూ అమ్మి, ఆ పొలమును కొనెను" (మత్తయి 13:44).

ఈ వాక్యాన్ని ఆలోచిస్తూ కూర్చున్నాను. "పరలోక రాజ్యము-ధనము" ఉపమానం రెండు సత్యాలను బోధిస్తుంది. 1. పరలోక రాజ్యము అన్నిటికంటే కోరదగిన అమూల్య నిధి. 2. అందులో మనం భాగస్తులుగా ఉండడానికి ఆటంకపరిచే సమస్తాన్ని ఇచ్చివేసి సంపాదించుకొనదగినది.

తనకు కలిగినదంతయూ "అమ్మి" అంటే ఒక వ్యక్తి తన ఆసక్తులన్నిటినీ వదిలి, మహోన్నతమైన క్రీస్తు అనే ఆసక్తిని హృదయమంతా నింపుకోవడం (రోమా 12:1).

"సజీవయాగంగా మన శరీరాలను ఆయనకు సమర్పించుకోవాలి". దేవుని సంతోషపెట్టాల నే ఏకైక కోరిక బలంగా ఉన్నప్పుడు ఆయన్ని ప్రేమిస్తూ, భక్తిగా జీవించడం ద్వారా, స్తుతిస్తూ ఆరాధించడం ద్వారా, పవిత్రత ద్వారా, మన శరీర భాగాలను ఆయన సేవకు సమర్పించడం ద్వారా సజీవయాగం సాధ్యమవు తుంది. ఆ పరలోక నిధి మన సొంతమవుతుంది అన్పించింది. ఆహా! ఎవరో విడమరిచి బోధిస్తున్నట్లు అంటే అరటి పండు తొక్కతీసి తినిపిస్తున్నట్లు ఎంత మంచి అవగాహన, ఎంత మంచి ఆలోచనలు... మనసు తృప్తిగా ఉంది.

పరలోక రాజ్యము చాలా విలువైనది. జ్ఞానులు ఎంత త్యాగం చేసైనా దానిని పొందడానికి ఇష్టపడతారు అన్పించింది. ఈ ఆలోచన రాగానే, కథలోని చెరువు నిండి దానిలో నుండి వచ్చే చల్లటి గాలి స్పర్శించినట్లయ్యి నా మది పుల కరించింది. నెర్రెలు విడిచిన నేల పచ్చదనంతో పలకరించింది. అనుకోకుండా నా పెదాలపై చిరునవ్వు మెరిసింది.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

++++++++

# నా పైన ఉన్నది ఎవరు?


రాయిని చెక్కితే శిల్పం అవుతుందని
బాధల ఉలితో నన్ను చెక్కుతానంటే ఎలా?
బంగారానికి పుటం వేస్తే మలినాలు పోతాయని
కష్టాల కొలిమిలో నన్ను కాల్చితే ఎలా?
నొప్పిని భరించేది నేను కదా...
"ప్రాణంలేని వాటితో నాకు పోలికేంటి?"
అని మధనపడుతోంది మనస్సు.

"సిలువను మోయడానికి క్రీస్తు చేసిన నేరం ఏమిటి?"
సూటిగా ప్రశ్నించింది సిలువ.
"ఆయన పరిశుద్ధుడు కదా...!" మనస్సు గుర్తుచేసింది;
"కలువరి సిలువపై క్రీస్తును ఎక్కించింది ఎవరు?
"నా పాపమే..." అని ఒప్పుకోడానికి అహం అడ్డొచ్చింది;
మౌనమే సమాధానమయ్యింది.

ఒక శిల్పిగా... కంసాలి వలె
దేవుడు నా జీవితంలో పనిచేస్తున్నాడని
అర్థమయ్యింది.
"సిలువ లేనిదే సింహాసనం ఎక్కలేనని"
బోధపడింది,
హృదయం తేలిక అయ్యింది.
మనస్సు... కుదుటపడింది.

– చిన్నారి రంగారావు
హయత్ నగర్ జోన్, హైదరాబాద్

(సిలువ అర్థం కాకపోతే జీవితం పరిపూర్ణంగా అర్థం కాదు సిలువ అర్థం కాకపోతే పాపం కూడా క్యాజువల్ అయిపోతుంది)



# మెంటార్స్‌ని మరచిన మెంటీస్

మరుసటి రోజే ఆగస్టు 15. స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరపాలని నా చుట్టూ ఉన్న వారంతా భావిస్తుంటే నాకు మాత్రం ఆ భావనే లేదు. ఎందుకంటే, అందరితో కలిసి స్వేచ్ఛగా భూమి మీద తిరుగుతున్నానే గాని ఈ లోకపు ఉచ్చులలో చిక్కుకున్న నాకు ఇంకా బానిసగానే ఉన్నానేమో అన్పించింది.

మరుసటి రోజు నా స్నేహితుని ఆహ్వానం మేరకు నేను ఒక ఇవాంజలిస్టిక్ క్యాంప్‌కు వెళ్ళాను. అక్కడ యేసు క్రీస్తు ప్రసాదించే స్వాతంత్ర్యాన్ని గురించి తెలుసుకున్నాను. చదువుకుంటున్న రోజుల్లో కుటుంబానికి దూరంగా స్వేచ్ఛగా, స్నేహితులతో సరదాగా జీవితాన్ని ఎంజాయి చేయగలుగుతున్నాను అనుకున్నానే గాని నిజమైన స్వేచ్ఛా పరిమళాలు నాలో లేవని ఎరిగి ఆ దినం అంటే ఆగస్టు 15, 1999న యేసుప్రభు ఇచ్చే స్వాతంత్ర్యాన్ని నా సొంతం చేసుకున్నాను. తొలినాళ్లలో ఎన్నో శోధనల గుండా వెళ్లినప్పుడు యేసుని వెంబడించడం చాలా కష్టమనిపించింది. ఆ సమయంలో నాకు మెంటర్ ఫ్యామిలీస్‌గా ఉన్న శ్యామ్ అన్న, విజయ్ అన్న కుటుంబాలు నేను ఆత్మీయంగా నిలబడటానికి వారు నన్నెంతో బలపరచారు.

సంవత్సరాలు గడిచిపోయాయి. నా ఆత్మీయ ప్రయాణమంతటిలో వారి సహాయం, సలహాలు తీసుకోవడానికి దేవుడు వారిని వాడుకున్నాడు. నేను ఉద్యోగంలో చేరిన తరువాత కూడా ఇయు పరిచర్యలో కొనసాగడానికి నా జీవితంలో ఆ తొలి దినాలు చాలా కీలకమైనవి. నన్ను బలపరచడానికి దేవుడే వారిని వాడుకున్నాడు. ఆరోజు వారు లేకపోతే ఈరోజు నేను లేను. శారీరకంగా బ్రతికి ఉండవచ్చు కానీ ఆత్మీయంగా దేవునికి చాలా దూరస్తునిగా ఉండే వాడినేమో...

ఇయు పరిచర్యలో మెంటార్స్ పాత్ర చాలా కీలకమైనది. ఈ రోజు చాలామంది విద్యార్థులు దేవునిలో స్థిరంగా, బలంగా ఉన్నారంటే దానికి కారణం ఆరోజు వారు మార్గదర్శకులుగా ఉండి దేవునిలో మనలను నిలబెట్ట గలిగారు కాబట్టే.

ఇక మెంటార్‌గా మెంటీ అయిన నీకు ఆత్మీయ విషయాలలో తోడ్పాటు అందించి, దేవుని విషయాలు తెలియచేసి, ఎన్నో ప్రశ్నలకు, ఎన్నో అనుమానాలకు సమాధానాలు అందించి, అవసరమైన ప్రతిసారి ధన సహాయం చేసి, కెరీర్‌కు సంబంధించిన విషయాలలో సలహాలు ఇచ్చి, ఉద్యోగం వచ్చిన తర్వాత వివాహానికి సిద్ధపరిచి, సంబంధం చూసి, వివాహ విషయంలో దగ్గరుండి అన్ని పనులు చూసుకుని, నీవు కుటుంబంగా దేవుని పరిచర్య చేయాలని ఎంతో ప్రయాసపడి, సొంత ఖర్చులను భరించి నిన్ను ఈ స్థాయికి తీసుకురావడానికి వారి ప్రయాస వర్ణనాతీతం.

మరి నీవు మెంటర్స్ ఫ్యామిలీతో సంబంధం

కలిగి ఉన్నావా? వారికి తరచుగా కాకపోయినా అప్పుడప్పుడు ఫోన్ ద్వారా కానీ ప్రత్యక్షంగా కానీ పలకరిస్తున్నావా? లేదా బొత్తిగా మర్చిపోయావా? ఎన్ని సంవత్సరాలు అయ్యింది మర్చిపోయి? వారి కోసం, వారి కుటుంబం కోసం ప్రార్థన చేస్తున్నావా? నీ మెంటర్స్ నీ కోసం ఎంతగా ప్రార్థించారో, కన్నీటితో దేవుని ఎలా వేడుకున్నారో ఒకసారి ఆలోచించు. "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి. (1 థెస్స 5:12,13).

నీకు మెంటార్స్‌గా ఉన్న వారివలె నీవు ఈరోజు పరిచర్యలో మెంటార్ చేస్తున్నావా? అదే త్యాగం, భారం కలిగి పరిచర్య కోసం ప్రయాస పడుతున్నావా? అవసరానికి వాడుకుని నీ మెంటార్స్‌ని మరిచావా? నీ మెంటార్స్ నిన్ను ప్రిపేర్ చెయ్యకపోతే ఈరోజు నువ్వు ఉండేవాడవు కాదు. అలానే ఈరోజు నీవు మెంటార్‌గా ఉండక, వాటి గురించి ఆలోచించి ప్రయాస పడకపోతే, ఎంతోమంది విద్యార్థులు తర్వాత రోజుల్లో పరిచర్యలో కొనసాగడం ఎంతో కష్టం. ప్రతి ప్రయాణంలో నీవు స్థిరంగా ఉండటం కోసం దేవుడు ఎందరినో వాడుకున్నాడు. వారు లేకపోతే నీ స్థితి ఆలోచించు? వారికి నీవు ఎంతో రుణస్తుడవు. వారందరిని బట్టి దేవుని స్తుతించాలి. అలాగే, మనం ఇంకొకరికి మెంటార్స్‌గా ఉండి గొప్ప నాయకుల్ని తయారు చేయాలి, ఆ బాధ్యత మనమీద ఉంది.

మెంటరింగ్ ద్వారా మనం మేలు పొందడమే కాదు ఇతరులకు కూడా మేలు చేయాలనే విషయాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదు, చెయ్యడానికి కూడా సిద్ధంగా ఉండాలి. మన తర్వాతి తరానికి మార్గనిర్దేశం చేస్తూ, మన జ్ఞానాన్ని, అనుభవాన్ని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని వారికి ఇవ్వవచ్చు. అది వారు తమ విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, దేవునిలో మంచిగా ఎదగడానికి, సంఘానికి, సమాజానికి ఉపయోగపడే వక్తులుగా తీర్చిదిద్దుతుంది. దేవుని సేవించడం, పొరుగువారిని ప్రేమించడం ఎలా ఉంటుందో మెంటరింగ్ ద్వారా నేర్పవచ్చు. మెంటరింగ్ విషయానికి వస్తే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక తలాంతు ఉంటుంది. దానిని ఉపయోగించుకుంటే మనమందరం ఇతరులను చక్కగా మెంటరింగ్ చేయవచ్చు. కాబట్టి ఇప్పటికైనా ఆలస్యం చేయక మన మెంటార్స్ అడుగు జాడల్లో నడుద్దాం. దేవుడు అట్టి కృపను అనుగ్రహించును గాక!

– డి ఆర్ కె మహేష్, హైదరాబాద్

*********

## కనుమరుగవుతున్న భారం

కళాశాల నిండా విద్యార్థులు
కళ్ళేదుటే క్రీస్తుని ఎరుగకనే
కళాశాల వదిలి వెళ్తున్న
కనీసం బాధ, భారం లేకుండా
కాలం వెల్లబీస్తున్న వాళ్ళం మనం


మనకంటే చిన్నోళ్లు నార్తేల్లి
అననుకూల పరిస్థితిల్లో
ఆకలిదప్పికలు కలిగి ప్రభు కోసం
పరిచర్య కోసం పరిగెడుతుంటే
అన్ని అనుకూలంగా ఉన్న
అర అంగుళం కదల్లేని అవిటోళ్లం మనం

ఎంతో మంది అన్నోల్ల కష్టం
విలువైన సమయం, త్యాగ ఫలమే మనం
కానీ తరువాత తరం కోసం
మన వంతు కష్టపడకుండా
నేను, నా కుటుంబం బావుంటే చాలు
అనుకునే స్వార్థపరులం మనం

ఇంకా ఎన్నాళ్ళు, ఎన్నెల్లు
ఏమి చేయకుండానే అన్ని చేస్తున్నట్లు
సమర్థించుకొని భుజాలు చరుసుకుందాం
ప్రభు రాకడ సమీపిస్తుంది
ప్రతిదీ లెక్క గట్టే సమయం ఆసన్నమైంది
ఇకనైనా మేల్కొందామా...?

– డా. రాంబాబు
గ్రాడ్యుయేట్, నిజామాబాద్ జోన్ –1

# ఏప్రిల్'23 పజిల్ - మీకా గ్రంథము (1-4 అధ్యాయాలు)



**అడ్డం**

1. ---- లో నుండి ప్రభువు మీ మీద సాక్ష్యము పలుకబోవుచున్నాడు.
2. సకల జనుల మీద, భూమిలోని సమస్తము మీద ఎవరు సాక్ష్యము పలుకబోవుచున్నారు?
3. వారు దుర్మార్గతననుసరించి నడుచుకొనియున్నారు గనుక వారు యెహోవాకు మొఱ్ఱపెట్టినను ఆయన వారి మనవి అంగీకరింపక ఆ కాల మందు వారికి కనబడకుండ తన్ను ---- చేసికొనును.
4. మందిరమున్న పర్వతము అరణ్యములోని ----ల వలె అగును (కుడినుండి)
8. యదార్థముగా ప్రవర్తించు వారికి నా మాటలు ---- కాదా?
10. నిర్భయముగా సంచరించువారిని చూచి వారు ---- లను మాత్రము విడిచి వారిపై వస్త్రములను లాగుకొందురు.
11. మంచముల మీద పరుండి ---- యోచించుచు దుష్కార్యములు చేయువారికి శ్రమ.
13. యోతాము, ఆహాజు, హిజ్కియా అను వారు ఎవరు?
16. మోరెషెత్గతు విషయములో మీరు ---- ఇయ్య వలసి వచ్చును.
17. ఆయన ---- యై అనేక జనములకు న్యాయము తీర్చును.
18. ఏమి వచ్చుచున్నదని యెహోవా సెలవిచ్చుచున్నాడు?
20. యాకోబు సంతతి ప్రధానులు, ఇశ్రాయేలీయుల అధిపతులు ఏమి ఎరిగి యుండుట వారి ధర్మమని ప్రకటించాడు?
21. దూరమునకు వెళ్ళగొట్టబడిన వారిని యెహోవా ఎలాంటి జనముగా చేయును అని చెప్పుచున్నాడు? (కుడినుండి)
23. జనుల ప్రధానులు ఏమి పుచ్చుకొని తీర్పు తీర్చుదురు?
24. చీట్లు వేయగా ఎక్కడ వారు పాలు పొందునట్లుగా నూలు వేయువాడొకడును ఉండడు?
25. ---- ను గూర్చియు, యెరూషలేమును గూర్చియు దర్శన రీతిగా మీకాకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు. (కుడినుండి)

**నిలువు**

1. ఆయన నడువగా అగ్నికి మైనము కరుగునట్లు ఏవి కరిగిపోవును?
2. షోమ్రోను చెక్కుడు ---- పగులగొట్టబడును.
5. ఆ దినమున జనులు మిమ్మును గురించి బహుగా అంగలార్చుచు ---- నెత్తుదురు. (క్రింది నుండి)
6. మీకా ఎవరు? (క్రింది నుండి)
7. మీకు నాశనము నిర్మూల నాశనము కలుగునంతగా మీరు ---- జరిగించితిరి.
9. మీరు దీని ప్రవచింప వద్దని వారు ---- చేయుదురు. ప్రవచింపని యెడల అవమానము కలుగక మానదు (క్రింద నుండి)
12. వారు తమ ఈటెలకు ---- గాను సాగగొట్టుదురు (క్రింది నుండి)
14. షోమ్రోనుకు చేనిలోని వేటివలె చేసెదను అని దేవుడు చెప్పున్నాడు?
15. ఇప్పటి నుండి ఎప్పటి వరకు యెహోవా సీయోను కొండ యందు వారికి రాజుగా ఉండును?
16. యూదా వారి ఉన్నత స్థలములు ఎక్కడివి? (క్రింది నుండి)
19. కళ్లములో ఒకడు పనలు కూర్చునట్లు యెహోవా వారిని సమకూర్చును, అయితే వారు ఆయన ---- తెలిసికొనకున్నారు (క్రింది నుండి)
22. ఏ పురము నందు సీయోనుకు రక్షణ కలుగును?

– సునీత రవిబాబు,
గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

# ప్రార్థనాంశాలు

## ఏప్రిల్ 2023

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్ : సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ :
హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
స్టాఫ్ కో–ఆర్డినేటర్స్ :
విద్యానగర్–సహో.బి.బాలాజీ & సహోదరి శ్రీలత
సూరారం– సహో.కె.రాజమణి
స్టాఫ్ : రంగారెడ్డి– సహో.సి.హెచ్. ప్రభాకర్
వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** అందరికి దేవుని కాపుదల, చక్కగా ముగిసిన వెస్ట్ డివిజన్ డిటిని బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** అందరికి దేవుని కాపుదల, చక్కగా జరిగిన బ్యూటిఫుల్ రూటెడ్ ప్రోగ్రామ్, గాస్పల్ ఇవినింగ్ ప్రోగ్రామ్, క్రమంగా జరుగుతున్న బాయ్స్ బైబిల్ స్టడీస్, టీమ్స్‌గా ఏర్పడి చేస్తున్న ప్రేయర్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, జ్ఞానం, నూతనంగా చేర్చబడిన విద్యార్థులు, ఇబియస్, బిబియస్, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు, భవిష్యత్తు, అందరికి దేవుని కాపుదల, ఆరోగ్యం, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్, డాక్ట్రిన్స్, డివోషన్స్, ప్రాక్టికల్ టాక్స్ చక్కగా తీసుకొనునట్లు, టీమ్స్‌గా ఏర్పడి రెగ్యులర్‌గా చేస్తున్న ప్రేయర్స్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటీ:** అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ శాంత రాజ్, శ్రీకాంత్, నోయల్, రాజ్ కుమార్‌ల వివాహాలు, విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు, అందరికి మంచి ఆరోగ్యం లభించునట్లు ప్రార్థించండి.

**మహేశ్వరం:** బాయ్స్‌కు నూతనంగా ఇబియస్ ప్రారంభం, రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్స్ రాణి క్రిష్టోఫర్, స్టెలా శ్రీకాంత్‌ల ఆరోగ్యం, నూతన గ్రాడ్యుయేట్స్ చేర్చబడునట్లు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** అందరికి దేవుని కాపుదల, రెగ్యులర్‌గా బిబియస్, ఇజియఫ్ జరుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్ సంగీత మనోజ్‌కు సుఖ ప్రసవం, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు, విద్యార్థినీల పరిచర్య కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** విద్యార్థులు ఇంటర్, నీట్, ఎంసెట్ పరీక్షలకు చక్కగా సిద్ధపడునట్లు, ఆత్మీయంగా ఎదుగునట్లు, వచ్చే విద్యా సం॥రానికి నూతన కమిటీ మెంబర్స్ కొరకు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** చక్కగా జరిగిన సిస్టర్ హర్షితా వివాహం, డిగ్రీ పరీక్షలలో చక్కటి ఫలితాలను సాధించిన విద్యార్థులను బట్టి స్తుతించండి.

విద్యార్థి విద్యార్థినీలకు ఇబియస్, బిబియస్‌లు రెగ్యులర్‌గా జరుగునట్లు, విద్యార్థి విద్యార్థినీల ఇబియస్‌లకు నూతన విద్యార్థులను దేవుడు అనుగ్రహించునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు విజన్ కలిగి పరిచర్య చేయునట్లు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** అందరికి దేవుని కాపుదల, చక్కగా జరిగిన డిటి క్యాంపు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

పదవ, ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థుల ఫలితాలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు, వివాహాలు, ఆ ప్రాంతంలో ఉన్న కుటుంబాల రక్షణ కొరకు ప్రార్థించండి.

**యల్‌బి నగర్:** దేవుని కాపుదల, దేవుడు వివిధ ప్రోగ్రామ్స్‌ను జరిగించిన దానిని బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ భవిష్యత్తు, వాలెడిక్టరీ ప్రోగ్రామ్, నూతన కమిటీ ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**ఘట్‌కేసర్:** సిస్టర్ లలితకు శ్రీనిధి కాలేజ్‌లో ఏయన్‌యం పోస్ట్ వచ్చినదానిని బట్టి, ఇంతవరకు పరిచర్యలో దేవుని సహాయమును బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** అందరికి దేవుని కాపుదల, చక్కగా పనిచేసిన కమిటీ మెంబర్స్, జరిగిన మిషన్స్ రిట్రీట్, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ ఏర్పాటు, విద్యార్థులు పరిచర్యను, చదువును బ్యాలెన్స్ చేసుకొనునట్లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగాన్ని, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు, జరగనున్న వేలడిక్టరీ, అందరు పర్సనల్ ఇవాంజలిజం చేయునట్లు, విద్యార్థులు బైబిల్ స్టడీస్ తీసుకొనుటకు చొరవ చూపించునట్లు, గ్రాడ్యుయేట్లు, విద్యార్థుల వారి సస్థలాలో టెస్టిమోని కలిగియుండునట్లు, పోటీ పరీక్షలు రాస్తున్న వారి కొరకు, ఇంటర్, పదవ తరగతి, డిగ్రీ పరీక్ష ఫలితాల కొరకు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** క్రియేటివ్ ఇవాంజలిజం ప్రోగ్రామ్‌కు వెళ్ళిన వారిని బట్టి, నూతన ఇబియస్ ప్రారంభమైనందుకు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

**హైటెక్ సిటీ:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, ఇజియఫ్‌కు నూతనంగా చేర్చబడిన గ్రాడ్యుయేట్స్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థులు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, ఆత్మీయ ఎదుగుదల, భవిష్యత్తు, సిస్టర్ షారోన్ కుటుంబ రక్షణ, తండ్రి చెడు అలవాట్లు మానునట్లు, అందరికి దేవుని కాపుదల, ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ నాగయ్య, దేవయ్య, ధనకర్, హరి కేశవ, సురేష్, రవి కిరణ్, సిస్టర్స్ షారోన్, త్రివేణిల వివాహాలు, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, కంబైన్డ్ గ్యాదరింగ్, బ్రదర్ కళాధర్‌బాబుకు హైదరాబాద్‌కు బదిలి అయిన దానిని బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, వేలడిక్టరీ ప్రోగ్రామ్, నూతన కమిటీ ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**సైదాబాద్:** టెస్టిమోనీ రిట్రీట్‌కు హాజరైన విద్యార్థులు, ఈ విద్యా సం॥లో పరిచర్యలో దేవుని కృపను బట్టి స్తుతించండి.

వేలడిక్టరీ ప్రోగ్రామ్, జరగనైయున్న ప్రోగ్రామ్స్, నూతనంగా చేర్చబడిన విశ్వాస విద్యార్థుల ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**కొంపల్లి:** బ్రదర్ జస్టిన్ రాయ్ సోదరునికి ఆస్ట్రేలియా వీసా, బిటెక్ మూడవ సు॥లో మంచి జిపిఏ వచ్చిదానిని బట్టి స్తుతించండి.

పోటి పరీక్షలకు సిద్ధపడుతున్న సిస్టర్ డైజి రాయ్, బ్రదర్ సతీష్ ఆత్మీయ జీవితం, ఉద్యోగంలో దేవుని సహాయం, పరీక్షలకు సిద్ధపడుతున్న హర్ష, బ్రదర్ జస్టిన్ ఉన్నత విద్య, ప్లేస్మెంట్ కొరకు, ఎఫ్రాయిం బోర్డ్ ఎగ్జామ్స్, సిస్టర్ పావని సుఖ ప్రసవం, బ్రదర్ శ్రీనివాస్ భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్:** అందరికి దేవుని కాపుదల, పరిచర్యలో దేవుని పడిపింపును బట్టి స్తుతించండి.

జరగనున్న డిటి, విద్యార్థుల పరీక్షలు, ఆత్మీయ ఎదుగుదల, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: ఖమ్మం - సహో. రవి
వరంగల్ - సహో. రామకృష్ణ
స్టాఫ్ :
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు & సహోదరి దీప్తి

**భూపాలపల్లి:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థులు దేవుని వాక్యమునకు చెవియొగ్గి ఆయన వైపు తిరుగునట్లు ప్రార్థించండి.

**వరంగల్:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపు, చక్కగా జరిగిన కంటైన్డ్ గ్యాదరింగ్, ఉమెన్స్ డే, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, బిబియస్‌లు, సిస్టర్ ప్రసన్న సోదరి రుఖ్మలకు దేవుడ నుగ్రహించిన ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

చక్కగా జరుగుతున్న యంపిసిలు, నూతనంగా ప్రారంభమైన ఇబియస్, బిటెక్, ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలు, ఈసెట్‌కు సిద్ధపడుతున్న అర్పణ్, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న సిస్టర్స్ కావ్య, ప్రసన్న, వేలడిక్టరీ ప్రోగ్రామ్ కొరకు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్ల ఉద్యోగం, కుటుంబాలు, ప్రయాణాలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**ఖమ్మం:** స్టాఫ్ బ్రదర్ నాగేశ్వరరావు వివాహం చక్కగా జరిగిన దానిని బట్టి స్తుతించండి.

గురుకులం డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సిస్టర్ ఉమకు కరీంనగర్ నుండి ఖమ్మంకు బదిలి అవునట్లు, బ్రదర్ రవికుమార్ హెచ్‌డబ్యుఒ ప్రిపరేషన్, గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ మణిబాబు, సురేష్, డా॥ రవిల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి & సహోదరి ఎన్.సుచిత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:
మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: జగిత్యాల – సహోదరి పి.జ్యోతి

**హుస్నాబాద్:** బైబిల్ స్టడీస్ చక్కగా తీసుకొనుచున్న విద్యార్థులు, ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో ఇబియస్ ప్రారంభమైన దానిని బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థులు చదువులలో బాగా రాణించునట్లు ప్రార్థించండి.

**కాటారం:** అందరికి దేవుని కాపుదల, రెగ్యులర్‌గా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలు, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, క్యాంపస్ ప్రేయర్స్, యంపిసిలను బట్టి స్తుతించండి.

పరీక్షలు రాస్తున్న ఆకాష్, అన్వేష్, హరికృష్ణ, రిథిత్, చరణ్, దీపక్, భవాని, భార్గవి, అపరంజని, కీర్తనలకు దేవుని జ్ఞానం, జరగనున్న యల్‌టి క్యాంప్, వేలడిక్టరీ, పిక్‌నిక్ ప్రోగ్రామ్‌ల కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

జరగనున్న యల్‌టి క్యాంపుకు విద్యార్థులు, స్పీకర్స్‌ల సిద్ధపాటు, డిగ్రీ, పీజీ విద్యార్థులు పరీక్షలకు సిద్ధపాటు, చక్కగా వ్రాయునట్లు ప్రార్థించండి.

**చెన్నూర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

పరీక్షలు రాస్తున్న ఫిలిప్, రాకేష్, కార్తీక్, పోహన్న, ఆదిత్య, రేణుక, లక్ష్మి, మల్లిఖార్జున, శివాని, లలిత, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న వెంకటేష్, మహేష్, రమేష్, వసంతల కొరకు, బ్రదర్ శ్యామ్ తర్వగా కొలుకోనేటట్లు ప్రార్థించండి.

**ఆసిఫాబాద్:** బెన్‌డొరలో ప్రారంభించిన బైబిల్ స్టడీ, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్ష ఫలితాలు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**బెల్లంపల్లి:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

టెన్త్, ఇంటర్, ఇతర పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, గ్రాడ్యుయేట్ వారి ఫ్యామిలీస్, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**లక్సెట్టిపేట:** రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగు తున్నందుకు, కాంట్రిబ్యూషన్స్ పంపుచున్న దానిని బట్టి స్తుతించండి.

టెన్త్, ఇంటర్, ఇతర పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** పయనీరింగ్ ప్లేసులు అయిన సుల్తానాబాద్, జేఎన్‌టీయూ (మంథని)లో ఇబియస్ ప్రారంభం, జేఎన్‌టీయూ (మంథని)లో గార్ల్స్ బిబియస్ ప్రారంభమైనందుకు స్తుతించండి.

జేఎన్‌టీయూ (మంథని)లో గార్ల్స్ బిబియస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, గుడ్‌ఫ్రైడే సందర్భంగా జరిగే ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
నల్గొండ - సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్
నల్గొండ - సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**చండూర్:** రెగ్యులర్‌గా బిబియస్, యంపిసిసిలు జరుగుతున్న దానిని బట్టి సుత్తించండి.

రానున్న విద్యా సం॥లో పరిచర్య అర్థవంతంగా జరుగునట్లు, నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ కాంటాక్ట్స్ లభించునట్లు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, ఉద్యోగాలు, ఇజియఫ్ చక్కగా జరుగునట్లు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** అందరికి దేవుని కాపుదల, ఈ విద్యా సం॥లో జరిగిన పరిచర్య, ఉమెన్స్ డే ప్రోగ్రామ్, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ ఉపవాస ప్రార్థనలు, కమిటీ మీటింగ్స్ చక్కగా జరుగుతున్నందుకు, గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో ఆనందిస్తునందుకు దేవుని స్తుతించండి.

జరగనున్న ప్రోగ్రామ్స్, విద్యార్థుల పరీక్షలు, అఫిలీయేషన్, పిక్‌నిక్, వాలడిక్టరీ ప్రోగ్రామ్, యల్‌టి క్యాంపు, విద్యార్థుల లభ్యత, స్పికర్స్ సిద్ధపాటు, మంచి వాతావరణం కొరకు ప్రార్థించండి.

**నల్గొండ:** రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, విద్యార్థులు ఆత్మీయంగా దేవునిలో ఎదుగుతున్నందుకు స్తుతించండి.

యంజీయూలో విద్యార్థినీల బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**ఐయిజా:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, గ్రాడ్యుయేట్స్ అందరు పరిచర్యలో పాల్గొను చున్నందకు స్తుతించండి.

**మహబూబ్‌నగర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, విద్యార్థుల చొరవను బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ అందరూ దేవుని వాక్యంలో లోతుగా ఎదుగునట్లు, వ్యక్తిగత ప్రార్థన, అర్థవంతమైన క్వయిట్ టైం కలిగియుండునట్లు, గ్రాడ్యుయేట్స్ పిల్లల ఆత్మీయ ఎదుగుదల, రక్షణ, ఆరోగ్యం, విద్యార్థులు విజన్ కలిగి పనిచేయునట్లు, వచ్చే విద్యా సం॥ కమిటీ కొరకు ప్రార్థించండి.

**నారాయణపేట:** జరిగిన క్యాంపులను బట్టి స్తుతించండి.

రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, విద్యార్థుల చొరవ కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

రెగ్యులర్‌గా బిబియస్, ఇబియస్, యంపిసిసిలు జరగునట్లు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, ఔట్‌గాన్ విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు, ఆర్థిక అవసరాలు తీర్చబడునట్లు, పిల్లల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, వార్షిక ప్రణాళిక నేరవేర్పు, సిస్టర్స్ కృప, నర్మదా, గ్రేస్, బ్రదర్ వెస్లీ తల్లి శివమ్మ గార్ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**అమరచింత:** బైబిల్ స్టడీస్‌కు హాజరవుతున్న విద్యార్థులు దేవునిలో ఎదుగునట్లు, హార్ట్ ఎటాక్ వచ్చిన బ్రదర్ అగ్రిప్పకు స్వస్థత లభించిన దానిని బట్టి స్తుతించండి.

విద్యార్థులు బైబిల్ స్టడీస్‌లో చక్కగా ఇన్వాల్ అవునట్లు, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారి కొరకు, విద్యార్థి విద్యార్థినీలకు బైబిల్ స్టడీస్‌ను కొన సాగించుటకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్
మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉషా
కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సిద్ధిపేట - సహో. పి.శివ కుమార్

**సంగారెడ్డి:** పరిచర్యలో దేవుని నడిపింపు, వార్షిక ప్రణాళిక నేరవేర్పు, మిని డిటి, యల్‌టి చక్కగా జరిగిన దానిని బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగమును

బ్యాలెన్స్ చేసుకొనునట్లు, బైబిల్ స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, సిస్టర్ అశోక్ పద్మ గృహ ప్రవేశం, బ్రదర్ నగేష్ గృహ నిర్మాణం, చెయ్యి ఫ్రాక్చర్ అయిన బ్రదర్ గోపాల్ కుమారుడు శ్యాంసన్‌కు స్వస్థత లభించునట్లు ప్రార్థించండి.

**ఆర్మూర్:** స్థానిక సంఘంతో చక్కని సంబంధం కలిగియున్నందుకు, డిటికి హాజరైన ముగ్గురు విద్యార్థులు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, విద్యార్థినీల బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

బీమగల్‌లో గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్‌కు పరిచర్యను పరిచయం చేయగలిగినందుకు, స్థానికంగా నూతన విద్యార్థుల కాంటాక్ట్స్ లభించునట్లు, డిటికి హాజరైన విద్యార్థులు సూర్య ప్రకాశ్, సంతోష్, పరమజ్యోతి, సూర్య తేజ ఆత్మీయంగా ఎదిగి, దేవునిలో స్థిరపడునట్లు, చదువును పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ సంధ్య, బ్రదర్స్ శ్యామ్, రవిల భవిష్యత్తు, వివాహం, విద్యార్థినీలు హారిక, ప్రవళిక, స్పందన, శిరీష సుగంధ, పవిత్ర, తిరుమల, రాణిల ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ స్పందన తల్లిదండ్రుల ఆరోగ్యం, హారికకు, ప్రవళిక తల్లికి, సంధ్య అమమ్మకు మంచి ఆరోగ్యం లభించునట్లు ప్రార్థించండి.

**తెలంగాణ యూనివర్శిటీ:** రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల సెమిస్టర్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**బోధన్:** రెగ్యులర్‌గా జరుగుతున్న గార్ల్స్ బైబిల్ స్టడీస్, విద్యార్థినీల హాజరు అవుతున్నందుకు, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్ లభించినందుకు, పరిచర్య ద్వారాలు తెరువబడుతున్నందుకు, సిస్టర్ లావణ్య గోపికి సుఖమైన కాన్పును దేవుడనుగ్రహించినందుకు స్తుతించండి.

రెగ్యులర్‌గా గార్ల్స్ బైబిల్ స్టడీస్ జరుగునట్లు, విద్యార్థులు విద్యార్థినీలైన నిఖిత, ప్రవళిక, శిరిషా, శైలజ, మౌనిక, మానస, అర్చన, వంశి, వాసుల ఆత్మీయ ఎదుగుదల, దేవునిలో స్థిరపడునట్లు, ప్రస్తుత విద్యార్థులు వచ్చే విద్యా సం॥లో కూడా కొనసాగునట్లు, బ్రదర్ ఆంద్రూ, సిస్టర్ జానకి, బ్రదర్ బన్నీల కుటుంబాలు పరిచర్యను, ఉద్యోగమును బ్యాలెన్స్ చేసుకొనులాగున ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** జరిగిన ఉమన్స్ డే, రెగ్యుల ర్‌గా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు, విద్యార్థినీల పరిచర్య, బ్రదర్ రవికి ఉద్యోగం, బ్రదర్ శ్రీకాంత్ నూతన వ్యాపారం, రెగ్యులర్‌గా బిబియస్ జరుగునట్లు ప్రార్థించండి.

**జహీరాబాద్:** జెస్సీకి దేవుడనుగ్రహించిన ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థులు ఆత్మీయంగా దేవునిలో ఎదుగునట్లు, విద్యార్థుల పరీక్షలు, సిస్టర్ రోజా తల్లి గారికి స్వస్థత, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయంగా ఎదుగునట్లు, పరిచర్యలో చురుకుగా పనిచేయునట్లు, తేజు సోదరి సోరియాసిస్ నుండి స్వస్థత లభించునట్లు, జెస్సీ కంటి పరీక్ష రిపోర్ట్ నార్మల్‌గా వచ్చునట్లు ప్రార్థించండి.

**సిద్ధిపేట్:** డిటి క్యాంపు చక్కగా జరిగినందుకు దేవుని స్తుతించండి.

డిటి క్యాంపుకు హాజరైన విద్యార్థులు చక్కగా క్వయిట్ టైం చేసుకొనునట్లు మరియు ఆత్మీయంగా ఎదుగునట్లు, డిగ్రీ స్టూడెంట్స్ పరీక్షల కొరకు ప్రార్థించండి.

**గజ్వేల్:** ఫెలోషిప్ రిట్రీట్ చక్కగా జరిగినందుకు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, బిబియస్‌ల ను బట్టి స్తుతించండి.

పాలిటెక్నిక్ విద్యార్థుల పరీక్షలు, వారి ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు విజన్ కలిగి పనిచేయునట్లు ప్రార్థించండి.

**నిజామాబాద్-1:** విశ్వాస విద్యార్థులకు చక్కగా జరిగిన మిషన్స్ రిట్రీట్, కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్, పరీక్షలకు అవసరమైన గైడెన్స్‌ను పొందినందుకు స్తుతించండి.

రెగ్యులర్‌గా ప్రేయర్ సెల్స్, యంపిసిలు కలిగి యుండుటకు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల కెరీర్ సంబంధించి దేవుని చిత్తం తెలుసుకొనునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ కొరకు, సెకండ్ లైన్ లీడర్‌షిప్, విజన్ అందించబడునట్లు ప్రార్థించండి.

## UESI-TS Financial Points

1. Praise God for His supplies throughout the financial year 2022–23.
2. Praise God for we have closed the financial year 2022–2023 with a surplus.
3. Praise God for we have closed the deficit that had accumulated for the last two months.
4. Praise God, for we have completed an internal audit.
5. Praise God for all the graduates who sacrificially contributed.
6. Praise God for all office bearers' continuous support.

## ADOPTED STATES

### Bihar

#### Pray for staff

1. Br. Laxman Teja and Sis. Hema Patna (SSIC)
2. Br. Prasanta and Sis. Ashoka (Bhagalpur)
3. Saiman Soren and Sis. Ruby (Purnia)
4. Sanju Kumari (Patna)
5. Nagarjuna Paleti (Darbhanga)
6. Markus Baskey (Gaya)

#### Praising Points

1. God's protection to all the students, graduates, and staff.
2. The state leadership training camp was held on March 4-9, and 28 people attended.
3. Young Graduates Fellowship on social media was conducted on February 4, 2023. 13 Young Graduates attended.
4. Tenali EGF (AP) has adopted Muzaffarpur City for prayer and financial support.

#### BEGF Concerns

1. Effective functioning of the state committee and all regional committees.
2. State monthly finance needs total 2.5 lakhs.
3. Need for camp centre and office for state
4. To reach more local students and graduates and raise ocal leadership and full-time workers.
5. Effective functioning of all committees (state, regional, and local)
6. Unreached campuses may be reached.
7. For missionary students, tent makers, and full-time workers.
8. To conduct the UESI and Gems Leaders Partnership Meeting on April 4, 2013.
9. BEGF state council on April 30-May 1 at Patna.

#### South West Region

1. To have regular and fruitful Bible studies at Patna, Gaya, Nalanda, Aurangabad, and Babua.
2. Every member should have PBS and personal prayer.
3. All committee members may be active and practise the core values.
4. To get more contacts with local graduates and students.
5. All EGFs may contribute monthly to BEGF.
6. E-retreat at Gaya Central University on April 7, 2023.
7. There is a need for tentmakers and open homes at Gaya and Babua.
8. To plan evangelistic efforts in unreached places.

#### North West Region

1. Students, graduates, and staff should have a regular quiet time and personal prayer time.
2. Regular EGF at Muzaffarpur, Raxaul, Hasanpur, Motihari, and Darbhanga.
3. Monthly contribution to BEGF from all EGFs.
4. EGF committee formation at all the places.
5. There is a need for tentmakers and open homes at Darbhanga, Motihari, and Muzaffarpur.
6. There is a need for one staff family for Muzaffarpur and one coordinator for Motihari.
7. Reshuffling of the North West Regional committee for the academic year 2023-2024.
8. To plan prayer walks at outreach districts.
9. To conduct the NWR year-end prayer conference on April 23.

#### North East Region

1. Effective function of the North East Regional Committee.
2. To conduct an evangelistic camp at Kishanganj on April 2023.

3. North East Regional EU and EGF Prayer on every Wednesday in Zoom
4. North East Regional committee prayer and planning meeting on the first Sunday of every month in Zoom.
5. All the planned micro prayer cells (MPC) may function well.
6. To increase financial support from ICEU and EGF.
7. Local graduates and senior students may own the vision and mission of UESI.
8. One coordinator is needed for Begusarai and Khagaria cities.
9. Missionary students and tent makers are needed for these contact centres.
10. To plan for prayer walks in outreach districts.

## Jharkhand

### State Committee members

- President: Mr. Prasoon Murmu
- Secretary: Mr. Shankar K
- Treasurer: Mr. Jaiwant Purty

Other Committee members

- Mr. Amerjeet Balmuchu, Mr. R.K.Roul
  Ms. Joana Besra, Mr. Manin Tigga

### Staff team

- Mr. Julius & Mrs. Manju Panna
- Mr. John Tirkey
- Mr. Robin Singh
- Mr. Ramesh. M
- Ms. Malti

The staff team may be good servant leaders and student counsellors. Graduate in charges Mr. Timothy Murmu and Mr. James Tiru may work effectively.

### State Student Cell

- Ms. Anubhuti Sristi (Ranchi)
- Mr. Abhishek Bhengra (Dhanbad)
- Mr. Innocent Murmu (Dumka)
- Mr. Abhinav Mahto (Jamshedpur)
- Mr. Joel Junas (ISM, Dhanbad)

### Praising Points

1. LTC was completed successfully on March 9, 2023, where 13 students participated and committed themselves to the Jharkhand ministry.
2. DTC was completed on March 12, 2023. Altogether, 17 students attended and committed themselves to becoming true disciples.

### Prayer Points

1. Gumla-SImdega: Pray for organising the Bible Quiz and sports program
2. Gumla-Simdega: Pray for organising an evangelistic camp here. Pray for its needs (speaker, venue, finance).
3. Pakur: Pray for initiating the EGF meeting and the evangelistic retreat in Pakur.
4. Daltonganj: Praise God for providing 10 students contacts in Medinirai Medical College, Daltonganj. Pray that we will be able to start a weekly cell.
5. Daltonganj: Pray for committee orientation for the new committee. May God help us select a senior advisor too.
6. Dumka: Pray for Gidhni Hostel and Mahila Hostel Bible Study Cells to be continued and pray for Sister Malti's quick recovery, as we know she met accident.
7. Pray for ministry development in these places: Ranchi, Jamshedpur, Khunti, Pakur, Godda, Hazaribagh, Bokaro, Simdega, Gumla, Garhwa, Daltonganj, and Dumka.
8. Pray for single graduates preparing for competitive exams and students preparing for semester exams and board exams.
9. Pray for single graduates and staff searching for a job and life partner. May God grant them a good job and a life partner in accordance with His will.
10. Pray for the upcoming program LLM to be held on April 14–16.

### Pray for students

1. Students may excel in their studies.
2. Students may raise their testimonies on campus.
3. Students may balance their studies and ministry. Also, they may attend regularly and participate in the Bible study with interest.
4. Students may maintain spiritual disciplines (quiet time, personal evangelism).
5. Pray for students who attended LTC and DTC recently. Pray that they become good disciples and leaders on their campuses.

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులై యున్నారు నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8-10).

మార్టిన్ లాయిడ్ జోన్స్ ఒక రైతు కథను చెప్పేవాడు. ఒక రైతు ఆనందంగా వంట గదిలోకి ప్రవేశించి ఎంతో ఆనందంతో తన భార్యతో మన ఆవు ఒక నల్లని, ఒక తెల్లని కవలలకు జన్మనిచ్చిందని ఆమెతో చెప్పాడు. ఈ ఆవులలో ఒకదానిని దేవుడికి ఇచ్చేయాలని నాకు ప్రేరణ ఉంది, మనము వాటిని పెంచుదాము, అవి అమ్మే వయస్సుకు వచ్చినపుడు మనము వాటిని అమ్మి ఒకదాని నుండి వచ్చే ఆదాయాన్ని ఉంచుకొందము, మరొకరి దానిని నుండి వచ్చే ఆదాయాన్ని ప్రభువుకు ఇద్దామని చెప్పాడు. అందుకు అతని భార్య దేవుని ఆవు ఏది అని అడిగింది? దానికి గురించి ఇప్పుడే అంత చింతించకు, ముందు ఆ రెంటిని పెంచుదాము అని రైతు సమాధానం ఇచ్చాడు.

కొన్ని నెలల తర్వాత అతను మరల వంటగదిలోకి నెమ్మదిగా ప్రవేశించాడు, చాలా విచారంగా ఉన్నాడు. అతని భార్య అతను ఎందుకు అంత విచారంగా ఉన్నారని అడిగింది, దానికి అతను, నీకు ఒక దుర్వార్త, ప్రభువు ఆవు చనిపోయిందని చెప్పాడు. ఎప్పుడూ ప్రభువు ఆవే ఎందుకు చనిపోతుంది? ఇంకా కొంత మంది అయితే తన ఆవుని ప్రభువు ఇంటికి తీసుకెళ్లాడు అంటారు. ఈ కథను చదివి మనము నవ్వుతాము కానీ మనమందరం భూమిపై ధనాన్ని కూర్చుకొంటాము. మన కొరకు విలాసవంతముగా, దేవుని కొరకు పేదవానిగా ఖర్చు చేస్తాము. మన జీవితములో ఎలాంటి ఆర్థిక సమస్య వచ్చినా మొదట దేవునికి ఇచ్చే విషయములో కోత విధించి, మన ఖర్చులు మాత్రం యధావిధిగా కొనసాగిస్తాము. దేవుని ఆవే ఎందుకు చనిపోతుంది? దేవునికి ఇచ్చే విషయములో సమృద్ధే, మనకు వృద్ధి. దేవుడు మనలను మెండుగా దీవుంచును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్ బాలన్స్ జీరో చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరముంది?

**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బాలన్స్‌ను జీరో చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. గత కొన్ని నెలలుగా ఉన్న లోటు 2.74 లక్షలు తీర్చబడినందుకు
3. ఈ ఆర్థిక సంవత్సరం 2022-23ను కొంత మిగులుతో ముగించుకొన్నందుకు
4. ఈ ఆర్థిక సంవత్సరపు ఇంటర్నల్ ఆడిట్ ముగించుకొన్న దానిని బట్టి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు

సురేష్ అర్జా

**ప్రార్థించండి**

1. పెరిగిన మన రాష్ట్ర బడ్జెట్‌కు (9.7 లక్షలు) అనుగుణముగా అన్నీ ఇజియఫ్‌లు తమ కాంట్రిబ్యూషన్‌ను పెంచులాగున
2. స్టడీ సెంటర్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయులాగున

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Mar-23 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 11,35,786.00 | Field Staff Salary | 4,04,957.68 |
| Staff Support | 20,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,52,978.00 |
| | | Office Staff Salaries | 81,447.56 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 38,544.00 |
| | | Missionary Upholders Trust (Payable) | 8,180.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Gratuity Fund | 18,077.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs &Maintenance | 17,923.52 |
| | | Previous Deficit | 2,74,929.76 |
| | | Staff Welfare | 86,748.48 |
| **Total** | **11,55,786.00** | **Total** | **11,55,786.00** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | Rs. | **PAYMENTS** | Rs. |
| UESI (Support from EGF's) | 2,09,506.00 | UESI | 2,09,506.00 |

# సౌందర్యం

గంటల కొద్ది చూడు – అద్దం ముందు బీడు
బయటకు వచ్చి చూడు – బింబం తెచ్చె చెడు
ఊరు తెలియకుండు – పేరు తెలియకుండు
గుణం తెలియకుండు – మాయజాలం అందం
నయనం చూడ – మెదడుకు నిండు
హృదయం పొంగు – చూసిన వెంటనే నీ ముందు

చీకటిలో మెరిసే తారలా
కనులకు సౌందర్యముగా నుండు
చూపునకు ఆకర్షణీయముగా నుండు
శిల్పకారి చెక్కిన వంటి పాదాలతో
నడకతో మురిపించుచుండు
వివేకముతో దరి చేరు చుండు

సొగసుతో పులకించును నవ్వును చిలకించును
ఆశలు చక రేపును ఊహలో నిను తెలుపును
నాకెవ్వరు లేరనును సర్వం నువ్వే అనును

జ్ఞానం, వ్యర్థము అని గ్రహింపజేసిన!
తెలివి, మోసకరము అని తెలిపిన!
వినకుండు నీ మది మాయతో నింపు నీ గది
చెరిగిపోవురా చర్మం వృద్ధాప్యమందు
నలిగిపోవురా అందం ముదిమి కాలమందు
చెప్పేరా దైవం, అందము గడ్డి పువ్వును పోలినదని
చూడరా దైవం, ఊదగా గడ్డి ఎండును పువ్వు రాలునని

మేడి మేలిమై ఉండు కదా?
పొట్టలో పురుగులుండు కదా?
యిది జగమెరిగిన సత్యం కాదా?

ధనవంతునికి ధనముండు
జ్ఞానవంతునికి జ్ఞానముండు
బలవంతునికి బలముండు
కాని అందరు బలహీనులే అందం ముందు
నశియించిరే కళ్ళముందు

గనుక తేనె పూసినటువంటి మాటలతో
నల్లని కాటుక లాంటి మెరిసే కళ్ళతో
వెదజల్లుతు విరభూసినా, పొడవాటి కురులతో
చంద్రబింబం వంటి గుండ్రని ముఖముతో ఆకర్షించెనా?

దేహమందు ముడతలు లేక యవ్వనురాలై
పాదరక్షలతో నీ ముందు అందముగా నడచినా
చంద్రబింభమంత అందముగలదై, సూర్యుని అంత స్వచ్ఛము
గలదై
రూపములోనైనా, చక్కని నడకతోనైనా, ఆకర్షించెనా?

క్షణికావేశంలో  నిజమని భ్రమపడి పోయి
బ్రతుకు పరమార్థం మరచి దరి చేరావే అనుకో
ఆలోచించక అల్పకాల సుఖంకోసం
నిగ్రహాన్ని కోల్పోయి దాన్ని లక్ష్య పెట్టావే అనుకో
త్రిప్పురా నీ మార్గం –  చెరపునురా నీ గమ్యం
హరించురా నీ బలం  – త్రుంచురా నీ జీవం

దాని దిశలో వెళ్లిన వారి దారి చూడు?
దాని ఆశ్రయించిన వారి ఆశ చూడు?
వారు దారిలోనే మాయమయ్యిరి
వారి ఆశలు నీరుగారి వ్యర్థమాయె

అందమును లక్ష్యపెట్టక నువ్వు ఎలా ఉన్నా
ప్రాణానికి ప్రాణంగా నిన్ను నిన్నుగా ప్రేమించి
కలువరి సిలువలో నీకోసం తన అందాన్ని
పది వెలలో అతిసుందరమైనా సౌందర్యాన్ని వికారం చేసుకుని
నువ్వు లోకపు అందానికి బానిసై ఆయనను విడచిన
చివరకు అన్నీ కోల్పోయి ఆయన దగ్గరకు వస్తానన్న
తన కౌగిలిలో చేర్చుకుని, ముద్దాడే నా యేసయ్య ప్రేమ
అనుక్షణం నీకోసం తపించి, నువ్వే ప్రాణంగా
అనుదినం నిన్ను ప్రేమించి, నువ్వే ఊపిరిగా
కలిగియున్న ఆయన ప్రేమను గుర్తించకుందువా?
గతించిపోయే లోక ప్రేమను సౌందర్యన్ని లక్ష్య పెట్టుదువా?

అందము మోసకరము – సౌందర్యము వ్యర్థము
ఇకనైనా మేలుకో – వాక్యాన్ని చదువుకో
పాపన్ని వదులుకో  – యేసుని హృది చేర్చుకో

– నోవా,  జీడిమెట్ల జోన్, హైదరాబాద్

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation)